జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 7 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# గంగమ్మ ఒడికి గణనాథుడు

ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం

హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు

భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం

భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు

గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

2





## మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

- " నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా
- మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు
- భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు
- రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి"

# ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

- సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నాం
- 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం
- అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు
- విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్



**అమరావతి**

సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. - మిగతా3లో



## 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్

- మరో 41 మందికి సిల్వర్ మెడల్స్
- 9న ఎన్టీఆర్ యూనివర్శిటీ స్నాతకోత్సవం
- అదేరోజు విద్యార్థులకు మెడల్స్‌ను ప్రదానం చేయనున్న గవర్నర్ నజీర్

**అమరావతి**

విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవం ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్, మరో 41 మందికి సిల్వర్ మెడల్స్‌ను యూనివర్శిటీ కులపతిఈ హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులను అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి

- 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కీలకమైన ఒప్పందం
- ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు



## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

- సుంకాల వివాదాల నడుమ : ట్రంప్ కామెంట్స్‌పై ప్రధాని మోదీ
- "ఇరు దేశాల సంబంధాలపై అధ్యక్షుడు ట్రంప్ భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నా
- భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి
- దీనికి కొన్ని గంటల ముందు భారత్‌తో సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.
- ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే.

# రైతులంటే అంత చిన్న చూపేంటి?



- ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు'
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు
- 'రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది
- రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?
- రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?
- ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు.

**తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రైతులకు యూరియా కొరత, రైతాంగ సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు' కార్యక్రమం చేపట్టనుంది. ఇందులో భాగంగా ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా 'అన్నదాత - మిగతా3లో



## ఎంపీ మిథున్‌రెడ్డికి మధ్యంతర బెయిల్

**అమరావతి**

వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఈనెల 9న జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతిస్తూ ఏసీబీ కోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరిగి 11వ తేదీన సరెండర్ కావాలని ఆయన్ను కోర్టు ఆదేశించింది. అక్రమ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఆయన్ను జూలై 19న అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

- మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ
- "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం
- ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది
- గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది
- రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది



**కర్నూలు**

రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కర్నూలు శివారులోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది. రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రజల నుంచి వచ్చే పన్నులు అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయి. - మిగతా3లో

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది. శోభాయాత్ర ఉదయం 6:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, శుక్రవారం రాత్రి భక్తుల భారీ రద్దీ కారణంగా వెల్డింగ్ పనులు ఆలస్యమవడంతో గంట విళంబంగా 7:44 గంటలకు బయలుదేరింది. "గణపతి బప్పా మోరియా" నినాదాలు, డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహకర వాతావరణంలో సాగింది. రోడ్ల వెంట, ఇళ్ల పైకప్పులపై భక్తులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే అనుకున్న సమయానికే నిమజ్జనం పూర్తి చేసేందుకు వేగంగా యాత్రను కొనసాగించారు. శోభాయాత్ర 2.5 కిలోమీటర్ల దూరంలో హుస్సేన్ సాగర్‌లోని నిమజ్జన పాయింట్‌కు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. ఒకటిన్నరకల్లా నిమజ్జనంపూర్తి అయింది. ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశ విగ్రహం సహజ మట్టి, సేంద్రీయ రంగులు, గడ్డి ఊకతో రూపొందించారు. ట్యాంక్ బండ్ పై మొత్తం 134 స్టాటిక్ క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్‌లో సుమారు 50,000 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి, ఈ ప్రక్రియ 40 గంటలపాటు కొనసాగుతుందని అధికారులు అంచనా వేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు 20 ప్రధాన సరస్సులు, 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం జరిగేలా ఉఊఓఅ ఏర్పాట్లు చేసింది, దీనివల్ల సహజ జలవనరులపై ఒత్తిడి తగ్గింది. ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జన



శోభాయాత్ర హైదరాబాద్‌లో భక్తి, సాంస్కృతిక సంబరాలకు ప్రతీకగా నిలిచింది. లక్షలాది భక్తులు, భారీ భద్రత, పర్యావరణ హిత ఏర్పాట్లతో ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా మారింది. ఈ శోభాయాత్ర హైదరాబాద్ యొక్క సామాజిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తూ, భక్తులకు మరపురాని అనుభవాన్ని అందించింది.

**శోభాయమానం..శోభాయాత్ర**

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈ ఏడాది 69 అడుగుల ఎత్తున్న బడా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేసే శోభాయాత్ర ఘనంగా సాగుతోంది. గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆగస్టు 27న ప్రారంభమైన నేపథ్యంలో, 11 రోజుల పాటు జరిగిన పూజల అనంతరం సెప్టెంబర్ 6న నిమజ్జనం జరుగుతోంది. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటున్నారు, భక్తి భావంతో 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఖైరతాబాద్ బడా గణేష్ మండపం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర... ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, ఇక్బాల్ మినార్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, అంబేద్కర్ విగ్రహం మీదుగా ట్యాంక్‌బండ్ వరకు సాగుతుంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్, పీవీ మార్గ్ మీదుగా హుస్సేన్ సాగర్ సరస్సులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. భారీ క్రేన్లు, ట్రాలీల సాయంతో విగ్రహాన్ని తరలిస్తున్నారు. ఈ ఏడాది గణేష్ విగ్రహం 'శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి'గా రూపుదిద్దుకున్నది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీసు శాఖలు ఈ ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేశాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు, జాయింట్ కంట్రోల్ సెంటర్లతో భద్రతా చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వర్షాల కారణంగా విద్యుత్ భద్రత, బారికేడింగ్, వాలంటీర్ల నియామకం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడు శోభాయాత్ర... కన్నుల పండుగగా సాగుతున్న గణనాథుడు ఊరేగింపు... మహా అద్భుతం శోభాయాత్రకు సంబంధించి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయి. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల ఖైరతాబాద్ గణేష్ మండపాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వంటి ప్రాంతాల్లో క్రేన్లు, బారికేడ్లు సిద్ధం చేశారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు ఈ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసులు సూచనలు జారీ చేశారు.ఖైరతాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర దేశవ్యాప్తంగా ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడ్ని లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ ను తీసుకు వచ్చారు. బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పాల్గొంటున్నారు. అన్ని చోట్ల లడ్డూల వేలం వేయడం సంప్రదాయం. అయితే ఖైరతాబాద్ గణేషుడి లడ్డూను మాత్రం నిర్వాహకులు వేలం వేయరు. నిమజ్జనానికి తరలించే ముందే.. భక్తులకు పంపిణీ చేశారు.

# మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

భారత్‌తో సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను కోల్పోయామని వ్యాఖ్యానించిన ఆయన.. తాజాగా నాలుక మడతేశారు. నిజంగా అలాంటిదేమీ జరగలేదని భావిస్తున్నాను అంటూ ట్రంప్ గత వ్యాఖ్యలను తిరస్కరించారు. స్థానిక కాలమాన ప్రకారం.. శుక్రవారం రక్షణశాఖ పేరును యుద్ధశాఖగా మారుస్తూ అధికారిక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ.. "నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా. మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు. రెండు దేశాల కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి" అని ట్రంప్ అన్నారు.

భారత్ రష్యా నుండి భారీగా చమురు కొనుగోలు చేస్తుండటం నన్ను నిరాశపరిచింది. నేను వారికి ఇది తెలియజేశాను అని అన్నారు. ఈ క్రమంలోనే అమెరికా భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించినట్లు ట్రంప్ తెలిపారు. అయినా కూడా ప్రధాని మోదీతో తన సంబంధాలు మంచి స్థాయిలో ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే.. చైనా టియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%ఆఖ%) సమావేశంలో భారత్, రష్యా, చైనా అధినేతలు కలిసికట్టుగా కనిపించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం" అని వ్యాఖ్యానించారు. ఆ వెంటనే ట్రంప్ సీనియర్ కౌన్సిలర్ పీటర్ నవారో భారత్‌పై విమర్శలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లతో లాభాలు పొందుతున్నదని, భారత టారిఫ్‌లు అమెరికన్ ఉద్యోగాలను కోల్పోయేలా చేస్తున్నాయని ఆరోపించారు. ఇంకోవైపు.. అమెరికా వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ కూడా భారత్ రష్యా చమురు కొనుగోలుపై అసంతృప్తి వ్యక్తం



అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ, తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి చాటింపు వేసుకున్నారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు. "గత

చేశారు. "ఇది ప్రజాస్వామ్య సంబంధిత అంశమని భావిస్తున్నాం. త్వరలో సానుకూల పరిణామాలు కనిపిస్తాయని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. అయితే.. తాజాగా తన వ్యాఖ్యలను ట్రంపే తోసిపుచ్చడం గమనార్హం. ఇదిలా ఉంటే.. భారత ప్రభుత్వం ట్రంప్ వ్యాఖ్యలపై నేరుగా స్పందించడం లేదు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలోనూ వెనకడుగు వేయడం లేదు. అదే సమయంలో అమెరికాతో వాణిజ్య అంశాలపై భారత్ చర్చలు కొనసాగిస్తోందని స్పష్టం చేసింది. భారత్-రష్యా సంబంధాలను మూడో దేశం దృష్టికోణంలో చూడకూడదని భారత ప్రభుత్వం అంటోంది.

**ఆ యుద్ధం ఆపడం ఈజీ అనుకున్నా కానీ.. ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

'అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిసేస్తా' - అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పిన మాట ఇది. అయితే, ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా

ఏడు నెల కాలంలో నేను చేసినంతగా ఎవరూ చేయలేరు. ఏడు యుద్ధాలను ఆపా. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అంతా అనుకున్నారు. కానీ, నేను వెళ్లి రెండు గంటల్లో దాన్ని ముగించా. 35-37 ఏళ్లుగా జరుగుతున్న యుద్ధాలను కూడా ఆపా. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నాకు ఉన్న స్నేహబంధం కారణంగా మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా సులువైన పని అని భావించా. కానీ, అది అంత ఈజీ కాదు. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణను ఆపడం అత్యంత కష్టతరంగా మారింది" అని ట్రంప్ వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కోసం ట్రంప్ గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇటీవల అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ భేటీ అయ్యారు. ఆ చర్చలు ఫలప్రదమైనట్లు ట్రంప్ చెబుతున్నప్పటికీ.. కాల్పుల విరమణకు అధికారిక ఒప్పందం మాత్రం జరగట్లేదు.

# సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్ ఇన్‌సైడ్ పాకిస్తాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు.

భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం



పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి



**న్యూఢిల్లీ :** అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ లిమిటెడ్ బూట (బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ట స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాయి. ఈమేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగాయని అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే పూర్తవడంతో, 2026 ప్రథమార్థం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు."వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ట శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ అఆ నా ఖాలియా అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డీజీపీసీ మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, ఆఉఖఅ మరిన్ని చర్చలు జరపనున్నారు. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు.ఆఉఖఅ భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 ఓని కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 ఓని ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ ఐ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది ఇటీవల జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.

## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

**న్యూఢిల్లీ :** భారత్‌పై సుంకాలు విధించిన కొన్ని రోజుల్లోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారినట్లు కనిపిస్తోంది. భారతదేశంపై సుంకాలు విధించిన తర్వాత, ఆయన ప్రధాని మోదీని తన మంచి స్నేహితుడు అని పిలుస్తున్నారు. మరోవైపు, ఆయనను ప్రశంసించే ఏ అవకాశాన్ని కూడా ఆయన వదులుకోవడం లేదు. ఇంతలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు ట్రంప్ ప్రశంసలకు ప్రతిస్పందించారు. భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ చేసిన సానుకూల ప్రకటనలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్ భావాలను తాను ఎంతో గౌరవిస్తానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావాలను, మా సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నా మని, పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశం-అమెరికా చాలా సానుకూల, దార్శనిక, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర, ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వైట్ హౌస్ లోని తన ఓవల్ కార్యాలయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఎల్లప్పుడూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్నేహితుడిగానే ఉంటాను. ఆయన అద్భుతమైన గొప్ప ప్రధానమంత్రి, కానీ ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు, కానీ భారతదేశం-అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది, ఆందోళన చెందడానికి ఏమీ లేదు. కొన్నిసార్లు అలాంటి క్షణాలు వస్తాయి." అని అన్నారు.అంతకుముందు, ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో భారత్-రష్యాను అత్యంత చీకటి చైనా చేతిలోకి వెళ్లిపోయామని అన్నారు. వారి భవిష్యత్తు దీర్ఘంగా, సంపన్నంగా ఉండాలని కోరుకుంటున్నాను. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా నాయకుడు జి జిన్‌పింగ్‌లతో ప్రధాని మోదీ ఉన్న పాత ఫోటోను కూడా ట్రంప్ పోస్ట్ చేశారు.జరిగిన ఎఇూ శిఖరాగ్ర సమావేశం నుండే ట్రంప్ వైఖరి మారడం ప్రారంభమైంది. కొన్నిసార్లు భారతదేశాన్ని కోల్పోయినందుకు ఆయన పశ్చాత్తాపడుతున్నట్లు సమాచారం. అదే సమయంలో, అతను సాధారణ సంభాషణలలో బెదిరింపులకు గురవుతున్నట్లు కనిపిస్తుంది. మొత్తంమీద, అమెరికా సుంకంపై భారతదేశం ఎటువంటి స్పందన తెలియజేయలేదు. దీంతో పాటు, రష్యా నుండి చమురు కొనుగోళ్లు కూడా కొనసాగుతున్నాయి. ట్రంప్ ఇప్పుడు భారతదేశాన్ని కోల్పోతామని భయపడటానికి ఇదే కారణం..!

**వాళ్లిద్దరూ మంచి మిత్రులే**

భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ జైశంకర్ ఈ విషయంపై స్పందించారు. "అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి" అని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు.ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని 'తన మిత్రుడు', 'గొప్ప ప్రధాని' అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో పాటు ఇతర అంశాలను చూపుతూ, అమెరికా ఇటీవల భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది "అన్యాయమైనది, అహేతుకమైనది" అని వ్యాఖ్యానించింది.

## రెండు టెర్రర్ గ్రూపులకు మా దేశం నుంచే నిధులు

కెనడా దేశాన్ని వేదికగా చేసుకుని ఖలిస్థానీ ఉగ్రవాదులు భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మన దేశం అనేక సందర్భాల్లో ఆరోపించింది. ఆ ఆరోపణలను కెనడా పలు సందర్భాల్లో తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే కెనడా ప్రభుత్వం 'టెర్రర్ ఫైనాన్సింగ్' పై తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. రెండు ఖలిస్థానీ ఉగ్ర సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందాయని ఆ నివేదికలో తెలిపింది. ఆ రెండు ఉగ్ర గ్రూపులు 'బబ్బర్ ఖాల్సా ఇంటర్నేషనల్', 'ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్' గా పేర్కొంది. '2025 అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్ అండ్ టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్ ఇన్ కెనడా' పేరిట అక్కడి ప్రభుత్వం ఈ నివేదికను రూపొందించింది. 'రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం కేటగిరీలో ఉన్న హమాస్, హెజ్‌బొల్లా, ఖలిస్థానీ వంటి ఉగ్ర సంస్థలకు కెనడా నుంచే నిధులు సమకూరుతున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లోని పంజాబ్‌లో స్వతంత్ర దేశస్థాపన కోసం హింసాత్మక మార్గాలకు మద్దతు ఇచ్చే ఖలిస్థానీ ఉగ్రమూకలు కెనడా సహా అనేక దేశాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. వీటికి గతంలో కెనడాలో విస్తృతమైన నిధుల సేకరణ నెట్‌వర్క్ ఉండేది.

# మోడీతో లోకేశ్ భేటీలు.. కథ అదేనా?



**విజయవాడ :** ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులకు కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్. గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్



**తిరుపతి :** లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్స్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కుంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కవగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమీా జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , అన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాదరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# 18 నుంచి అసెంబ్లీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరవుతారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు, ముగింపు రోజున గవర్నర్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం కనిపించడం లేదు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోతే తాము వచ్చేది లేదని ఇప్పటికే తేల్చేశారు. అయితే వరుసగా అరవై రోజుల పాటు సభకు రాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం సభకు ఉంది. ఈ దిశగా చర్యల గురించి ఆలోచిస్తామని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పారు. అందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు హాట్ టాపిక్ గా మారనున్నాయి.గత సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి జగన్ సహా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే వారు గవర్నర్ ప్రసంగ పాఠాలు చించి వేస్తూ.. నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. అధికారికంగా తాము సభకు హాజరైనట్లేనని..అందుకే అనర్హతా వేటు పడదని వారు భావించారు. అది గవర్నర్ ప్రసంగం అనేది బిజినెస్ డే కాదని.. అది లెక్కలోకి రాదని తర్వాత అసెంబ్లీ వర్గాలు చెప్పాయి.

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ.. అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించాం. కర్నూలులో పదివేల టిడ్కో గృహాలతో చేపట్టిన టౌన్‌షిప్‌ను గత పాలకులు ఆపేశారు. రాష్ట్రం మొత్తం 163 టౌన్‌షిప్‌ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కర్నూలు నగరంలో ఆక్రమణలకు గురైన పార్కు స్థలాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. జగన్నాథ గట్టుపై ఉన్న హౌసింగ్ కాలనీని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారు. త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుంది” అని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యేల బొగ్గుల దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులంటే అంత చిన్న చూపేంటి?

-మొదటిపేజీ తరువాయి

పోరు’ పోస్టర్‌ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు, రాయన భాగ్యలక్ష్మి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..‘రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది. రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?. రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?. రైతులంటే అంత చిన్న చూపేంటి?. ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు. రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తాం. ఈనెల 9న ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతాం. రాష్ట్రంలో ఇప్పటికి 60 శాతం సాగు కూడా కాలేదు. కానీ, ఎక్కడా యూరియా మాత్రం అందటం లేదు. యూరియాను టీడీపీ నేతలే బ్లాక్ మార్కెట్‌కు తరలించుకున్నారు. సమస్యను సృష్టించి, అందులో నుంచి దోపిడీ చేయటం టీడీపీ నేతలకు బాగా తెలుసు. రైతులకు విత్తనాలు, ఎరువులు ఏవీ అందటం లేదు. ఎరువుల కొరత లేదంటున్న చంద్రబాబుకు రైతుల క్యూలు కనపడటం లేదా?. కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతులు కనపడటం లేదా?. మిర్చి, పొగాకు, మామిడి రైతులు కష్టపడుతుంటే చంద్రబాబు చోద్యం చూశారు. వైఎస్ జగన్ వెళ్తే హడావుడిగా కేంద్రానికి లేఖలు రాశారు. ఉల్లికి ధర లేదని వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్తే మళ్ళీ హడావుడి చేశారు. ఇదేమైనా నియంతృత్వ పాలనా?. యూరియా అడిగితే బెదిరించే సీఎంని ఇప్పుడే చూస్తున్నాం’ అని వ్యాఖ్యలు చేశారు.

## 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్

-మొదటిపేజీ తరువాయి

విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ %-% చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించనున్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

## ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

-మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

# జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక

**కడప :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు. అంటే కనీసం పందొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో పదకొండు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వైసీపీ నుంచి గెలవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటిమి పార్టీ లు చెబుతుంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా దక్కితేనే ప్రజాసమస్యలపై చర్చించడానికి అవసరమైన సమయం దక్కుతుందని వైసీపీ వాదిస్తుంది. తమ గొంతు వినిపించని సభలో తాము ఎందుకు రావాలంటూ వైసీపీ ప్రశ్నిస్తుంది. అయితే ఈసారి ఖచ్చితంగా జగన్ తో పాటు ఎమ్మెల్యేలందరూ హాజరు కావాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశముంది. టీడీపీలో హాట్ టాపిక్ అరవై రోజులు వరసగా... ఒక సభ్యుడు వరసగా అరవై సమావేశ దినాలు గైర్హాజరయితే ఆ సభ్యుడు తన ఎమ్మెల్యే పదవి కోల్పోయే అవకాశముంది. ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ అధికారం రాజ్యాంగంలో శాసనసభకు ఉంది. అయితే జగన్ మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుంది. లేకపోతే పులివెందులకు ఉప ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ శాసనసభ సమావేశాలకు హాజరవుతారా? లేక ఉప ఎన్నికల్లో తేల్చుకుందామని జగన్ గైర్హాజరవుతారా? అన్నది చూడాల్సి ఉంది. జగన్ పంతానికి పోతే పదవికే ప్రమాదం సంభవిస్తుంది. రాజీ పడితే సభలో ఏం జరుగుతుందన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనసభకు హాజరైతే మాత్రం సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశముంది.

## సంపాదకీయం

# తాతాబామ్మల వెలుగు జిలుగులు

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు. గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రచి ఏట కార్మికపు దినం (సెప్టెంబర్ తొలి సోమవారం) తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 07 సెప్టెంబర్ 2025న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్-మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు-మునుమరాళ్లు, 10 ముని మనుమలు-మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు-మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులా లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు-మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు. అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు-మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు-మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు-మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు-మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్పుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం. భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాథాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముడనుమలు-మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

# ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం విశేషం





ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించ బోయే విశేషమైన ఆకాశ సంఘటన. మనిషి ఆకాశాన్ని పరిశీలించడం ప్రారంభించిన నాటి నుండి చంద్రుడు అతనికి రహస్య మయమైన ఆకర్షణగా నిలిచాడు. పౌర్ణమి రోజున చంద్రుడు సంపూర్ణ కాంతితో మెరిసి పోతాడు. అయితే కొన్ని సందర్భాల్లో భూమి నీడలోకి ప్రవేశించి నల్లటి లేదా ఎర్రటి వర్ణంతో మారిపోతాడు. అదే చంద్రగ్రహణం. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే రేఖలో చేరినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడుతుంది. సూర్యుడికి, చంద్రుడికి మధ్యగా భూమి వెళ్ళినప్పుడు, భూమి నీడ చంద్రుడిని పూర్తిగా కప్పివేస్తుంది. చంద్రుడు పూర్తిగా భూమి నీడలో మునిగితే దాన్ని ఖగ్రాస చంద్రగ్రహణం అంటారు. ఈ సమయంలో చంద్రుడు రక్తవర్ణంలో మెరిసిపోతాడు. దీనిని రక్త చంద్రుడు లేదా బ్లడ్ మూన్ అని పిలుస్తారు. 2025 సెప్టెంబర్ 7 ఆదివారం భాద్రపద పూర్ణిమ రోజున జరిగే ఈ ఖగ్రాస చంద్ర గ్రహణం భారత దేశంలో పూర్తిగా దర్శనమిస్తుంది. భారత ఖగోళ పరిశోధన మండలి గణనల ప్రకారం ఈ గ్రహణం ఈ గ్రహణం రాత్రి 9 గంటల 58 నిమిషాలకు భారత కాల మానం ప్రకారం ప్రారంభమవుతుంది.పాక్షిక గ్రహణం ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, రాత్రి 9:57:05 గంటలకు, గరిష్ట గ్రహణం (శిఖరం): సెప్టెంబర్ 7, 2025, రాత్రి 11:41:50 గంటలకు, పాక్షిక గ్రహణం ముగింపు: సెప్టెంబర్ 8, 2025, తెల్లవారు జామున 1:26:35 గంటలకు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పూర్తిగా కనిపిస్తుంది. గ్రహణ వేధ ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, మధ్యాహ్నం 12:57:05 గంటలకు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి గ్రహణ వేధ: సెప్టెంబర్ 7, 2025, సాయంత్రం 6:57:05 గంటలకు, గ్రహణ వేధ ముగింపు: సెప్టెంబర్ 8, 2025, ఉదయం 5:20:00 గంటలకు... ఈ సమయాలు దేశవ్యాప్తంగా స్వల్ప తేడాలతో కనిపిస్తాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో ఈ గ్రహణం స్పష్టంగా దర్శనమిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇది ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కనిపించనుంది. ముఖ్యంగా భారత దేశం, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తూర్పు దేశాల్లో సంపూర్ణ ఖగ్రాసం స్పష్టంగా వీక్షించవచ్చు. అమెరికా ఖండంలో మాత్రం భాగంగా మాత్రమే కనిపిస్తుంది. చంద్ర గ్రహణం పూర్వాభాద్ర, శతభిషా నక్షత్రాలలో శనీశ్వరుడు అధినేత అయిన కుంభ రాశిలో ఏర్పడనుంది. ఈ నేపధ్యంలో చంద్ర గ్రహణాన్ని కుంభ, సింహ రాశుల వారు గ్రహణాన్ని చూడకుండా ఉండటం మంచిది. చరిత్రలో చంద్ర గ్రహణాలు అనేక సందర్భాల్లో మానవ జీవనాన్ని ప్రభావితం చేశాయి. 1504 జనవరి 29న క్రిస్టోఫర్ కొలంబస్ జమైకాలో స్థానికులను ప్రభావితం చేసేందుకు చంద్ర గ్రహణాన్ని ఉపయోగించాడు. 1910 ఫిబ్రవరిలో హేలీ ధూమ కేతువు సమీపంలో ఉన్నప్పుడు సంభవించిన చంద్రగ్రహణం ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు కలిగించింది. 2018 జూలై 27న 21వ శతాబ్దంలోనే అతి దీర్ఘమైన ఖగ్రాస చంద్రగ్రహణం జరిగి 1 గంట 43 నిమిషాలపాటు కొనసాగింది. 2022 నవంబర్ 8న జరిగిన చంద్రగ్రహణం ఆసియా, ఆస్ట్రేలియా, అమెరికాలో అద్భుతంగా కనిపించింది. దాదాపు 100 సంవత్సరాల తర్వాత పితృపక్షం ప్రారంభం వేళ చంద్ర గ్రహణం ప్రారంభమవుతుంది. పురాణాల ప్రకారం సముద్ర మథనంలో అమృతాన్ని దొంగిలించిన రాహువు విష్ణువు సుదర్శన చక్రముతో శిరస్సు కోల్పోయి గ్రహ శక్తులుగా మారాడు. అప్పటి నుండి రాహువు సూర్యుడు, చంద్రుణ్ణి తరచుగా గ్రహిస్తూనే ఉంటాడని విశ్వాసం. అందువల్ల చంద్ర గ్రహణం రోజున ఉపవాసం చేయడం, మంత్ర జపం చేయడం, స్నానం చేసి దానం చేయడం శ్రేయస్కరమని శాస్త్రోక్తం. తులసి ఆకులు ఆహారంలో వేసి భద్ర పరచడం, గ్రహణ సమయం మొత్తం విష్ణు నామస్మరణ చేయడం పుణ్యప్రదమని స్మృతులు చెబుతున్నాయి. పితృ దేవతలకు తర్పణం చేయడం కూడా విశేష ఫలప్రదం. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్ర గ్రహణం రాశులపై ప్రభావం చూపుతుంది. కర్కాటక, మకర రాశుల వారికి ఇది శుభప్రదమని, మిథున, ధనుస్సు రాశుల వారికి ఆర్థిక, మానసిక ఒత్తిడులు తలెత్తవచ్చని విశ్లేషణలు ఉన్నాయి. వృషభ, తుల, వృశ్చిక, కుంభ రాశుల వారికి మిశ్ర ఫలితాలు ఉంటాయి. అయితే భక్తి, జపం, ధ్యానం ద్వారా ప్రతికూలతలు తగ్గుతాయని విశ్వాసం. శాస్త్రీయంగా చంద్ర గ్రహణం ఖగోళ శాస్త్రవేత్తలకు పరిశీలనకు అరుదైన అవకాశం. టెలిస్కోపులతో చంద్రుని వర్ణ మార్పులను, భూమి వాతావరణ ప్రభావాలను అధ్యయనం చేస్తారు. చంద్రగ్రహణం భూమి వాతావరణ స్థితిగతులను అంచనా వేసే సహజ పరిశోధన. మొత్తానికి 2025 భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించే ఖగ్రాస రాహు గ్రస్త చంద్రగ్రహణం శాస్త్రపరంగా అరుదైన దృశ్యం, పురాణ దృష్టిలో రాహు చంద్రుని కల్పిత సంగ్రామం, ధార్మికంగా పుణ్యకర సమయం, జ్యోతిష్య పరంగా గణనీయమైన ప్రభావం కలిగిన సందర్భం. గ్రహణాలు ఆసక్తికరమైన ఖగోళ సంఘటనలు అయినప్పటికీ, చంద్రగ్రహణం కేవలం ఆకాశపు నీడ మాత్రమే కాదు, అది శాస్త్రం, పురాణం, ధర్మం, సంస్కృతి అన్నింటినీ మిళితం చేసే అపూర్వమైన అనుభవం.

# అజరామరాలు... ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 - సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామ్మూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి.జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986-90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి - కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ - కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

## సహ్యాద్రి ఒడిలో సజీవ చిత్రపటం

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని సహ్యాద్రి పర్వత పంక్తుల మధ్య సాగే కుంటాల జలపాతం ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ సమీపంలో గోదావరి ఉపనది కడెం నది పై ఏర్పడిన ఈ జలపాతం రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుండి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి 44కు సమీపంలో ఉండటంతో పర్యాటకులకు చేరుకోవడం సులభమే. సుమారు 45 మీటర్ల ఎత్తు నుంచి జలపాతంలా కురిసే నీటి ప్రవాహం ఘోషిస్తూ కిందకు జారిపడే దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతానికి శకుంతల, దుష్యంతుల పురాణ కథతోనూ అనుబంధం ఉంది. స్థానికుల విశ్వాసం ప్రకారం శకుంతల ఈ జలపాతం వద్ద తరచుగా స్నానం చేసేదని చెబుతారు. ఈ కారణంగా కుంటాల జలపాతం ఆధ్యాత్మికతతో కూడిన ప్రాధాన్యం కూడా సంతరించుకుంది. జలపాతం సమీపంలోని రాతిగుహల్లో ప్రతిష్ఠితమైన శివలింగాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే సోమన్న జాతరకు కేంద్రంగా నిలుస్తాయి. వేలాది మంది భక్తులు ఆ లింగాలను దర్శించుకుని పూజలు చేసి జాతరలో పాల్గొంటారు. కుంటాల పరిసరాలలో మూడు జలగుండాలు ఉండగా, వాటిలో ప్రముఖమైనది సోమన్న గుండం. అడవులతో నిండిన ఈ ప్రాంతం ప్రకృతి వైవిధ్యానికి నిలయం. టేకు చెట్లు అధికంగా ఉండే ఈ అటవీ ప్రదేశంలో అనేక జంతువులు, పక్షులు విస్తారంగా కనిపిస్తాయి. వర్షాకాలం రాగానే ఈ ప్రాంతం సజీవ చిత్రపటంలా మారుతుంది. జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కడెం నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించి జలపాతం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ సమయంలో ఒకేరోజులో పదివేల నుండి పదిహేను వేల వరకు సందర్శకులు రావడం సాధారణం. పర్యాటక శాఖ అంచనాల ప్రకారం వర్షాకాలంలో లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ జలపాతం సోయగాన్ని ఆస్వాదించేందుకు వస్తారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా విస్తారంగా సందర్శకులు తరలివస్తారు. టీఎస్ఆర్టీసీ వారాంతపు ప్రత్యేక బస్సు సర్వీసులు ఈ రద్దీకి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అయితే ఈ స్థలంలో పర్యాటక సౌకర్యాలు తక్కువగా ఉండటం పెద్ద సమస్యగా మారింది. పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిపోక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అభివృద్ధి కోసం విన్నవించినా ప్రతిపాదనలు పత్రాలపై మాత్రమే నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో భద్రతా పరమైన లోపాలు కూడా తీవ్ర సమస్యగా మారాయి. ఇప్పటివరకు జలపాతం వద్ద జారి పడటం, ఈతకు ప్రయత్నించడం వంటి కారణాలతో కనీసం ముప్పై అయిదు ప్రాణనష్టాలు సంభవించినట్లు అధికార గణాంకాలు

# డేరంగుల బాలాజీ పుట్టినరోజు వేడుకలు...





**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేరంగుల బాలాజీ పుట్టినరోజు సందర్భంగా వారి మిత్రులు ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రుయా ఆసుపత్రి వద్ద 1000 మంది రోగులకు వారు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు దేరంగుల బాలాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం తిరుపతి ప్రభుత్వ రుయా ఆసుపత్రి వద్ద ఆయన మిత్రులు ప్రకాష్ ఆధ్వర్యంలో మిత్రబృందం రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 1000 మంది రోగులు వారి సహాయకులు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బాలాజీ పుట్టినరోజు సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అన్నారు అందులో భాగంగానే నేడు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన పుట్టినరోజు సందర్భంగా అనేక సేవ కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలియుగ ప్రత్యయము శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు ,శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఆవశ్యకతపై వర్క్‌షాప్ నిర్వహణ

**రాయచోటి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు విద్యార్థుల కోసం ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ కమ్యూనికేషన్ మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్ అంశాలపై ఒకరోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. నేటి పోటీ వాతావరణంలో విద్యార్థులు విజయాన్ని సాధించాలంటే సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అత్యంత అవసరమని ఈ వర్క్‌షాప్ ద్వారా మరోసారి ప్రతిపాదించబడింది.ఈ వర్క్‌షాప్‌కు ప్రముఖ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ట్రైనర్ ఏ. రామేశ్వర్ గౌడ్ ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా హాజరై శిక్షణ అందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన చెప్పారు "ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నంత మాత్రాన సరిపోదు. దానిని సరైన రీతిలో వ్యక్తపరచడం, ఎదుటివారికి క్లుప్తంగా మరియు స్పష్టంగా వివరించడం చాలా ముఖ్యం. ఆత్మన్యూనతా భావాన్ని దూరం చేసుకుని కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యం సాధిస్తే ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించగలడు" అని పేర్కొన్నారు.అలాగే ఇంటర్వ్యూలలో తరచుగా ఎదురయ్యే ప్రశ్నలు, వాటికి సమాధానాలు చెప్పే విధానంపై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. "ఇంటర్వ్యూ అనేది కేవలం టెక్నికల్ పరీక్ష మాత్రమే కాదు, మన వ్యక్తిత్వాన్ని, మన ఆలోచనలను, మన కమ్యూనికేషన్ శైలిని అంచనా వేయడానికి ఒక వేదిక. అందువల్ల విద్యార్థులు తమ




ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని సరిగా ప్రాక్టీస్ చేస్తే ఏ ఇంటర్వ్యూనైనా సులభంగా అధిగమించగలరు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "మా కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము. మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందితే విద్యార్థులు మరింత ఆత్మవిశ్వాసంతో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. నేటి తరానికి పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఇవి తప్పనిసరి నైపుణ్యాలు. క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడి చదివే మనస్తత్వం ఉంటే లక్ష్యం చేరుకోవడం చాలా సులభం. ప్రతి విద్యార్థి కళాశాలలో జరిగే ప్రతి అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి" అని సూచించారు.ఈ వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ వర్క్‌షాప్ ద్వారా అనేక విలువైన విషయాలను నేర్చుకున్నామని, భవిష్యత్తు కెరీర్‌లో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

# లఘు చలన చిత్రాలు సమాజాన్ని చైతన్య పరుస్తాయి.



అంతర్జాతీయ లఘు చలన చిత్రాల పోటీలలో మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం సెప్టెంబర్ 6.** లఘు చిత్రాలు సమాజాన్ని చైతన్యపర్చటంతో పాటు మంచి సందేశాన్ని ఇస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ పాలకొల్లు శ్రీ రామచంద్ర మినీ గార్డెన్ లో శనివారం నిర్వహించిన నాల్గవ అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కళలకు కళాకారులకు నిలయమైన పాలకొల్లులో అంతర్జాతీయ స్థాయిలో రఘు చలనచిత్ర పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు పాలకొల్లు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన కళాకారులలో చలం దాసరి నారాయణరావు అల్లు రామలింగయ్య కోడి రామకృష్ణ వంటి కళాకారులు ఎంతో మంది ఉన్నారన్నారు. పాలకొల్లు కళా వైభవాన్ని ముందు తరాల వారికి తెలియడానికి లఘు చలన చిత్రాలను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. కళల పట్ల ఆసక్తి ఉన్నవారు తమ ఆలోచనలను తమలో ఉన్న ప్రతిభను చాటటానికి ఈ లఘు చలనచిత్రాలు వేదికగా ఉపయోగపడతాయన్నారు. స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత తక్కువ నిడివి ఉండే రఘు చలనచిత్రాలు పట్ల ప్రజలలో ఆదరణ పెరిగిందని సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో లఘు చలన చిత్రాలను తీయడానికి నిర్మాతలు నూతన నటులు దర్శకులు ముందుకు వస్తున్నారన్నారు. పాలకొల్లులో ఆధునిక సౌకర్యాలతో నిర్మితమవుతున్న బొండాడ వెంకటరాజు గుప్తా ఎన్టీఆర్ కళాక్షేత్రాన్ని త్వరలో ప ప్రారంభించడానికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరాజు సినిమా నిర్మాతలు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ చేగొండి హరి రామ జోగయ్యలను మంత్రి రామానాయుడు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.లఘు చలనచిత్ర పోటీలలో ప్రదర్శన కు ఎంపికైన లఘు చలనచిత్రాలను ప్రదర్శించగా ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు.సారస్వత సమితి అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకొల్లు లో గతంలో మూడుసార్లు లఘు చలన చిత్రాల పోటీలు నిర్వహించామని ఇప్పుడు నాలుగవ సారి నిర్వహిస్తున్నామని తెలిపారు. కేశి రాజు రాంప్రసాద్ ఏబీఎన్ వర్మ ఎ వి కె సుజాత వంగ వంశీ గుడాల హరిబాబులు సభా సంచాలకులుగా వ్యవహరించారు. పాలకొల్లు కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ది, సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, రాజేంద్ర కుమార్, పెనుమత్స కోటి రామచంద్రరాజు తదితరులు మాట్లాడారు. సారస్వత సమితి కార్యవర్గ సభ్యులు ముత్యాల రామారావు, బొక్క రమాకాంత్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, గొర్ల శ్రీనివాస్, చవ్వాకుల నరేష్ ముత్యాల శ్రీ వాత్సవ, కాలనాదభట్ల సుధీర్, ఇమ్మిడి రాజేష్, పెనుమత్స కేశవరాజు, బోళ్ళ శ్రీనివాస్, చిలుకూరి భీమన్న కసుకుర్తి నరేంద్ర, ధనాని సూర్యప్రకాష్, ప్రతాప్ రాజు, అల్లూరి పద్మ వర్మ, తదితరులు కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.

## స్వామివారి లడ్డు వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న దాడిశెట్టి స్వామి

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఏలూరులో ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు.. వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న దాడిశెట్టి స్వామి..... మండలంలో గణేష్ నిమజ్జనం వేడుకలు శనివారం అంగరంగ వైభవం గా జరిగాయి. ఆదివారం చంద్రగ్రహణం రావడంతో ముందుగానే గ్రామాల్లో గణనాథులను ఊరేగించి చెరువులు కాలవ ల లో నిమజ్జనం చేశారు. ఏలూరులోని శ్రీలక్ష్మి సాక్షి గణపతి ఆలయం వద్ద తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుండుని స్థానిక వెంకటపతి రాజు చెరువులో నిమజ్జనం చేశారు. మండపం వద్ద లడ్డును వేలంపాటలో దాడిశెట్టి స్వామి కైవసం



చేసుకున్నారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు కూడా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందాలి



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు కాస్పా లో కొలువైన అనంత పద్మనాభ స్వామి వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గడికోట మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్రతానికి అధిపతి శ్రీమహావిష్ణువు అయిన అనంత పద్మనాభ స్వామి. ఆయన అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలి అన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అవార్డు అందుకున్న పోలవరం

**జడ్పిటిసి కలుం హేమ కుమారిని ఘనంగా సత్కరించిన... బుట్టాయిగూడెం సర్పంచులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 6** పోలవరం మండలం జడ్పిటిసి కలుం హేమ కుమారిని బుట్టాయిగూడెం మండలం 14 గ్రామపంచాయతీ సర్పంచ్ లు జడ్పిటిసి నివాసంలో కలసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల కాలంలో త్రివేణి సంగమం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజా రమణ ఆధ్వర్యంలో దివంగత నేత తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుమీద అవార్డు ప్రధానోత్సవం పోలవరం జడ్పిటిసి కలుం హేమ కుమారికి ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని సర్పంచులు తెలియజేశారు. అనంతరం హేమ కుమారి దంపతులను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ... బుట్టాయిగూడెం మండలం నుండి వచ్చిన సర్పంచులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కసాపురం ఆలయంలో ఉప ప్రధాన అర్చకులుగా ప్రశాంత్ స్వామి




**గుంతకల్లు సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్న ప్రశాంత్ స్వామి ని దేవాదాయ శాఖ వారు ఉప ప్రధాన అర్చకులుగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ ఈ ఉత్తర్వులను ఆలయ ఈవో విజయరాజు ప్రశాంత్ స్వామికి అందజేశారు.కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి కృపతో నాకు ఉప ప్రధాన అర్చకులుగా రావడం చాలా సంతోషంగా ఉందని, నాకు ఉప ప్రధాన అర్చకులు గా బాధ్యత రావడానికి సహకరించిన దేవదాయ శాఖ వారికి,ఆలయ ధర్మకర్తకు, కసాపురం దేవస్థానం కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రశాంత్ స్వామి తెలిపారు.

## అనంతగిరి జూనియర్ కళాశాల మరియు గిరిజన బాలికల పాఠశాల 2.విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన

**కార్యక్రమం నిర్వహించిన జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రతినిధులు.**




**అనంతగిరి మండలం సెప్టెంబర్ 6.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** సమాజంలో మహిళలపై జరుగుతున్నదాడులు. అత్యాచారాలు మొదలగువంటి నరాలపై ప్రభుత్వం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల.అనంతగిరి గిరిజన బాలికల పాఠశాల 2. యందు శనివారం నాడు జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రతినిధులు ఎం.ఎస్ కే సునీత. సంధ్యారాణి లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న తీవ్రమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందుగాపోక్స్ చట్టంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని.బాల్య వివాహాల వలన కలిగే హాని గురించి చిన్నారులు ఎదుర్కొంటున్నసంఘటనలు దృష్టిలో పెట్టుకుని తక్షణ సహాయం అందించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని విద్యార్థినిలకుసూచించారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన చైల్డ్ లైన్ 1 0 9 8. యాసిడ్ దాడులు. బాలికలపై లైంగిక దాడులు తదితర వేధింపులు సమయములో181.మహిళా హెల్ప్లైన్. 100. పోలీస్ ఎమర్జెన్సీ.1098. చైల్డ్ లైన్ నెంబర్లకు తక్షణ చర్యగా ఫోన్లు చేసి సహాయం పొందవచ్చునని మహిళా ప్రతినిధులు సూచనలు అందజేశారు అనంతగిరి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ బి. రాజం నాయుడు. జూనియర్ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది. గిరిజన బాలికల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది.వాసనియా మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.


# పోలవరంలో ఇంటింటికీ ‘మనమిత్ర’ - వాట్సప్ గవర్నెన్స్?పై ప్రజలకు అవగాహన.

.. డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 6** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 5 వ తేదీన న మనమిత్ర వాట్సాప్ సర్వీస్ పై అవగాహన నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా పోలవరం మండలంలోని 14 గ్రామ పంచాయతీలో శనివారం ఇంటింట ఈ కార్యక్రమం నిర్వహించదామైనది. పోలవరం రామయ్యపేట మూడవ సచివాలయం పరిధిలో జరిగిన “మన మిత్ర” వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమానికి ఎల్. రవికుమార్, డిప్యూటీ ఎం.పీ.డీ.వో పాల్గొని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఇంటి వద్ద నుండి సుమారు 720 సర్వీసులను ఈ వాట్సాప్ ద్వారా మన మిత్ర 9552300009 ఫోన్ నెంబర్ ద్వారా సేవలను వినియోగించు కోవలసినదిగా ఆయన తెలియజేసినారు. ప్రతి ఒక్కరు మనమిత్ర వాట్సాప్ నెంబర్ ను సేవ్ చేసుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే దీనిని ఎలా ఉపయోగించాలి, ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపై కుటుంబంలో ఉన్న వారందరికీ అవగాహన కల్పించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గణనాథుని శోభాయాత్ర





- గణేష్ యూత్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిమజ్జనోత్సవం
- ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు, గరిడి విన్యాసాలు ,తప్పుడు గుళ్ళు
- మేళ తాళాలు ,డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- డీజీ పాటలకు ఉత్సాహంగా యువకుల కేరింతలు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని పొందూరు మండలం లోలుగు గ్రామం లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా పురోహితులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనం పైన వినాయకుని ప్రతిమను ఉంచారు. మేళతాళాలు , డప్పు వాయిద్యాలతో వినాయకుని శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవం లో భాగంగా చిన్నారులతో ఏర్పాటు చేసిన కోలాటాలు , గరిడి విన్యాసాలు , తప్పుడు గుళ్ళు ,విశేష వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు , యువతీ యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా డీజే పాటలకు కేరింతలు కొడుతూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదాలను అందజేశారు. అనంతరం గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు.

# సేవ్ ఆర్డీటీ పాదయాత్రకు భారతీయ భీమ్ సేన మద్దతు..







**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** కరువు జిల్లాలో విద్యాభివృద్ధికి సహకరించిన ఆర్డీటీని గొంతు నులిమే ప్రయత్నంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని మార్చుకోవాలని భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పామిడి సాకే ఓబులేసు అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు అనంతపురం బార్డర్ నుండి అనంతపురం కలెక్టర్ కార్యాలయం వరకు ప్రజా ఉద్యమ నేత సాకే గోవిందు చేపట్టిన పాదయాత్ర శనివారం పామిడి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సాకే ఓబులేసు పాదయాత్రలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల మంది విద్యార్థులకు భవిష్యత్తును ప్రసాదించిన ఘనత ఆర్టీడీదే అన్నారు. ఆర్డీటీ నిలుపుదల, ప్రస్తుత చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే! అన్నారు. ఆర్డీటీ సంస్థ ఎఫ్సీఆర్ ను పునరుద్ధరించాలని సేవ్ ఆర్డీటీ పేరుతో పాదయాత్ర చేస్తున్న ప్రజా ఉద్యమ నేత సాకే గోవిందు పాదయాత్రకు భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సాకే ఓబులేసు ఆధ్వర్యంలో భారతీయ భీమ్ సేన సభ్యులు మద్దతు ఇచ్చారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లాకు సంజీవని లాంటి ఆర్డీటీని కేంద్రం కుట్రపూరితంగా అణచివేసే ఆర్డీటీ మీద విషం కక్కే ప్రయత్నం చేస్తుందని అనంతపురం జిల్లాలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి ఎంతో మందికి జీవనాధారంగా ఉన్న ఆర్డీటీని సమూలంగా పెకలించి వేయాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కొన్ని వేల మంది విద్యార్థులను ఆర్డీటీ సెట్ ద్వారా కార్పొరేట్ కళాశాలలో చదివించి వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి కృషి చేసిందన్నారు. అదేవిధంగా కొన్ని లక్షల మందికి కార్పొరేట్ వైద్యాన్ని సైతం ఉచితంగా అందించి వారికి ప్రాణాలకు భరోసాగా నిలిచిందన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఎంతోమంది నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ఆర్డీటీకే చెందుతుందన్నారు అలాంటి సంస్థను అనంతపురం నుంచి తరిమే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం నడుం బిగించిన సాకే గోవిందు కు భారతీయ భీమ్ సేన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు భవిష్యత్తులో ఆర్డీటీ సంరక్షణకై ఎలాంటి కార్యక్రమం నిర్వహించిన స్వచ్ఛందంగా పాల్గొంటామని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని బి ఆర్ నగర్ చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ గోవింద్ గోపాల్ మాతృ మూర్తి బొడ్డేపల్లి గౌరమ్మ మృతి చెందారు. అదేవిధంగా టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన దవల రమేష్ బాబు మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని శనివారం మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శించారు. ఆ కుటుంబాలను వాదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టెక్కలి ఇంచార్జ్ పెరడా తిలక్ రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం పిల్లల వలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను స్థానిక సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. అనంతరం బుడుమూరు పోలినాయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. నాయకత్వ లక్షణాలను ,జీవిత నైపుణ్యాలను నేర్పుతూ ,వారి ప్రతిభని వెలికి తీయడంలో ఉన్నత స్థానాలకు చేర్చడంలో వారి కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అపుస్మా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న శ్రీ విజేత టీచర్ కరుణ



**తాళ్లపూడి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవం 2025 ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్ వేడుకల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ లో బయాలజీ టీచర్ గా పనిచేస్తు న్న ఎం కరుణ బెస్ట్ టీచర్ అవా ర్డు అందుకున్నారు. కొవ్వూరు శాసన సభ్యులు ముప్పడి వెంకటేశ్వరరావు, అపూస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ రెడ్డి, బాలా జీ, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కొవ్వూరు ఏ ఎం సి డైరెక్టర్ కె విజయ కుమార్, మాజీ ఏ ఏం సి చైర్మన్ ఆళ్ల హరిబాబు, అ పూస్మా కొవ్వూరు జోన్ ప్రెసి డెంట్ వి వి అనీష్, కార్యదర్శి వెంకటరత్నం, ట్రెజరర్ తీమోతీ రాష్ట్ర ఈ సి మెంబర్ నెల్సన్ ఆంటోనీ, పి ఆర్ కె రాజు, జోన్ స్కూల్ కరెస్పాండంట్ లు, టీచ ర్లు పాల్గొన్నారు. శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు బెస్ట్ టీచ ర్ అవార్డు అందుకున్న ఎం కరుణ టీచర్ కి అభినందనలు తెలిపారు

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జ నాలు




**తాళ్లపూడి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో వినా యక నిమజ్జనాలు ఎటువంటి అవాంఛనీయల సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి. తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ నిమజ్జనలు నిర్వ హించారు. మండల కేంద్రమైన తాళ్లపూడి లో శ్రీ మోదుగు లమ్మ, విఘ్నేశ్వర,సుబ్రహ్మ ణ్యేశ్వర, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మరియు నామన. పరమేశ్వరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభ వం వినాయకుడిని నిమ జ్జనాని కి ఊరేగింపు గా బయ లు దేరి గ్రామంలో ప్రతి వీధి లోను భక్తులకు గ్రామ ప్రజలకు వినాయకుడు దర్శన మిచ్చా డు. భక్తి పాటలతో యువత నృత్యాలు చేశారు .తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం లో లడ్డు వేలం పాటలో 27000/ రూపాయలతో అదే గ్రామానికి చెందిన తిరుమ లశెట్టి. సత్యనారాయణ (అన పండు)దక్కించుకున్నారు. అ నంతరం గ్రామం అంతా వినా యకుడిని ఊరేగించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలోతేజ,నరేష్,నాని,శ్రీనివాస్,యాకబ్,సాయి,విష్ణు, తదిత రులు పాల్గొన్నారు

## సర్వేపల్లి జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శం

శ్రీ విజేత లో ఘనంగా గురుపూజోత్సవం

టీచర్స్ ని సన్మానించిన విద్యార్థులు



**తాళ్లపూడి,సెప్టెంబర్6, ప్రజాజ్యోతి న్యూస్** తత్త్వవేత్త, దార్శనికుడు, రాజ నీతిజ్ఞుడు డా సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు గురుపూజో త్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సర్వేపల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయు లను సన్మానిస్తూ బహుమతు లు అందచేశారు. ప్రధానోపా ధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఉపా ధ్యాయ వృత్తి నుండి దేశంలోనే అత్యున్నత స్థాయి రాష్ట్రపతి వరకు ఎదిగిన సర్వేపల్లి జీవి తం ప్రతి విద్యార్థికి, ముఖ్యం గా ప్రతి ఉపాధ్యాయునికి ఆద ర్శం కావాలని తెలిపారు. పాఠ శాల అధ్యాపక బృందం కర స్పాండంట్ దంపతులను సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలీ, అకడమిక్ ఇంచార్జ్ కె. కరుణ, వర్ధన్ రాజు, గంగారత్నం, సలోమి, వెంకట్, విజయ్, సాయిలత, చంద్ర మాలిక, మేరీ కిరణ్మయి, చంద్రిక, విద్యా ర్థులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు

– ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు సందర్శించిన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర బృంద సభ్యులు

**లావేరు , ప్రజా జ్యోతి న్యూస్ :** లావేరు మండలం బెజ్జి పురం గ్రామంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం సభ్యులు సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో బెజ్జిపురం యూత్ క్లబ్ ఆవరణములో ఏర్పాటు చేసినటువంటి ప్రకృతి వ్యవసాయం సార్వత్రిక సూత్రాలు చక్రం సందర్శించి, చక్ర యొక్క ఆవశ్యకతను ఎం.ఎఫ్. ఏ గోవింద రెడ్డి పూర్తిగా వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేయటానికి అవసరమైనటువంటి ఇన్పుట్స్ బీజామృతం తయారీ, ద్రవ జీవామృతం తయారీ, ఘనజీవామృతం తయారీ, జిల్లేడు ద్రావణం తయారీ, నీమాస్త్రం తయారీ, విసముసిడి కషాయం తయారీ రాష్ట్ర బృంద సభ్యులకు తయారీ విధానము, ఉపయోగించే విధానము మరియు లాభాలను రిజనల్ టెక్నికల్ అధికారులు హేమసుందర్ విపులంగా వివరించడం జరిగినది.వీటితో పాటు రైతులు యొక్క నవధాన్యాలు సాగు చేసినటువంటి పొలాలను పరిశీలించి రైతుల యొక్క అనుభవాలను అడిగి తెలుసుకన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ధనుంజయ్ , ఎన్ .ఆర్. ఓ టీం తరుణ్



ఆదిత్య ,బి. శ్రీను ,ఎన్ ఎఫ్ ఏ ఐ సి టి శివకృష్ణ , ఎన్ ఎఫ్ ఏ ట్రైనింగ్ గోవింద్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ, డి.ఎం.ఎం.టి రాంబాబు , యూనిట్ ఇన్చార్జులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతుల పాల్గొన్నారు.

# దళితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తా

ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్

**తాళ్లపూడి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్రంలో వివక్షత లేకుండా దళితులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అండగాఉంటుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. తాళ్లపూడి కి విచ్చేసిన ఆయన నక్కా. చిట్టిబాబు నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దళితులకు సం బంధించి రిజర్వేషన్లు గాని ఎస్సీ ఎస్టీ కేసులు గాని ల్యాండ్ వివాదాలు గాని పూర్తి స్థాయి లో న్యాయం జరిగేలా చేస్తానని అన్నారు. అందరితో పాటు సమానంగా సంక్షేమ పథకాలు అందించనున్నామని అన్నారు. ముఖ్యంగా ట్రైబల్స్ నాన్ ట్రైబల్స్ యాక్ట్ కారణంగా ఆ ప్రాంతంలో ఉన్న దళితులకు సంక్షేమ పథకాలు అందడంలో కొంతమేర ఇబ్బంది ఉందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బాధింపబడిన దళితునికి న్యా యం జరిగేలా విచారణ జరపా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరి గిందని అన్నారు. దళితులకు పూర్తి భరోసా ఇచ్చేలా ఈ కమి షన్ పనిచేస్తుందని అన్నారు. గతంలో లా కాకుండా ప్రస్తుతం దళితులకు ఏ సమస్యవచ్చినా సంబంధిత అధికారులతో మా ట్లాడి సమస్యను 15 రోజు ల నుండి 30 రోజుల్లోపు సమస్య లను పరిష్కరించే దిశగా చర్య లు తీసుకోవడం జరుగుతుం దన్నారు.ముఖ్యంగాఫిర్యాదు దారుడు ఇచ్చిన కంప్లైంటుకు తిరిగి తెలుగులో అర్థం అయ్యే



లా జవాబు ఇచ్చేలా అధికారు లకు ఆదేశాలు జారీ చేశామ న్నారు. గతంలో పలువురు అన్యాయానికి గురి అయ్యా రని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం చేయడం జరిగిందని అన్నారు ప్రస్తుతం నూతన ఎస్సీ కమిష న్ వచ్చిన తర్వాత 150 నుండి 160 కేసులు వరకు టేక్ అప్ చేయడం జరిగిందని గతంలో 100 కేసుల కి కొన్ని మాత్రమే పరిష్కారంఅయ్యేవనిఅన్నారు దళితుల ఫిర్యాదు లపై కేసులు కట్టి విచారణ జరిపిన తర్వాత తప్పుడు కేసు అని తేలితే కేసు కొట్టేయవచ్చునిఅన్నారు.అంతేగాని రాజకీయ, కుల, గ్రామ నా యకుల ఒత్తిళ్లకు లొంగి కేసు ను తారుమారు చేయొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అదేవిధంగా ఫిర్యాదు దారుడు ఎవరి మీద అయితే కేసు పెడతాడో అది తప్పుడు కేసు అని తేలితే తిరిగి ఫిర్యాదు దారుడు పై కేసు పెట్టేలా చర్యలు తీసు కుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరి. రాంబాబు, బోడపాటి. కాశీ విశ్వనాథం,నామా. సురేంద్ర కుమార్, నీలం. భద్రరావు , తాతారావు, ఆనంద్ కుమార్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# వై ఎస్ రావు మెరిట్ అవార్డు ను విద్యార్థికి అందజేత

.గురుభక్తిని చాటుకున్న రాధాకృష్ణ

**తాళ్లపూడి, సెప్టెంబర్ 6,ప్రజాజ్యోతి న్యూస్** నలభై ఏళ్ల క్రితం కామర్స్ బోధించిన మాస్టారి పేరుమీద ఒక ప్రోత్సాహక బహుమతిని ఏర్పాటుచేసి గురుభక్తిని చాటు కున్న పరస. రాధాకృష్ణ మాస్టారిని కళాశాల లెక్చరర్లు అభినందించారు వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ ప్రథమ సంవత్సరం కామర్స్ గ్రూపులో ద్వితీయ స్థా నం సాధించిన జుత్తిగ మానస అనే విద్యార్థినికి శనివారం వై యస్ రావు మెరిట్ అవార్డు ను పరస రాధాకృష్ణ అందించారు. ఇంటర్ విద్యార్థులకు కామర్స్ సబ్జెక్టును బోధించడంలో లెక్చరర్ స్వర్గీయ వైయస్ రావు ఎంతో ఖ్యాతి గాంచారు. ఆయన పేరు మీద ఆయన శిష్యబృందం లో ఒకరైన జయధ్వని ఎడిట ర్.పరస రాధాకృష్ణ వైయస్ రావు మెరిట్ అవార్డును ఏర్పా టు చేసారు. వేగేశ్వరపురం ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు ఇంటర్మీడియట్ మొద టి సంవత్సరం విద్యార్థులకు అందించే ఏర్పాటు చేసారు. కే.ఎస్.ఆర్.ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అందించే ప్రోత్సాహక బహు మతుల జాబితాలో వైయస్ రావు మెరిట్ అవార్డును కూడా చేర్చారు.వైయస్ రావు మాస్టా రి వద్ద కామర్స్ నేర్చుకున్న అనుభవంతో వందలాదిమం దికి కామర్స్ శిక్షణ నిచ్చే అదృ ష్టం కలిగినందుకు కృతజ్ఞతా బావంతో ఆయన పేరుమీద రెండువేల నగదుతో వైయస్ రావు మెరిట్ అవార్డుని ఏటా ఇవ్వడం జరుగుతుందని పరస రాధాకృష్ణ తెలిపారు .వైఎస్.రావు మాస్టారి అభిమాన శిష్య బృందంలో ఒకరైన కల్లూరి దక్షి ణామూర్తి కూడా స్పందించి ప్ర థమ స్థానం సాధించిన వారికి రూ 3000 అందించే ఏర్పా టు చేసినందుకు రాధాకృష్ణ కృతజ్ఞ తలు తెలిపారు.నలభై ఐదేళ్ల క్రితం చదువుచెప్పిన లెక్చరర్ పై తరగని అభిమానాన్ని పెం చుకుని ఆయన పేరు మీద అవార్డును ఇవ్వడం ఎంతో అభినందనీయమని ప్రిన్సి పాల్ గరగ .శ్రీనివాస్ పేర్కొ



న్నారు.పూర్వ విద్యార్థి సంఘం చేస్తున్న కృషిని అభినందిం చారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు తిరుమల గౌరీనాథ్ ,కే.సూర్యకళ, దుర్గారావు, వీరభద్ర రామకృష్ణ, ఆంజనేయులు, విజయ రత్నకుమారి,శాంత కుమా రి తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్య పేదలకు అందనంత దూరం అవుతోంది

కొన రఘుపతి

**బాపట్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మెడికల్ కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సమర్థనీయం కాదని మాజీ ఎమ్మెల్యే కొన రఘుపతి విమర్శించారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన రంగంలో ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సిందని సూచించారు.ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలు స్థాపన పేరుతో ప్రభుత్వం మరో భారీ కుంభకోణానికి శ్రీకారం చుట్టబోతుందని రఘుపతి ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య మరింత అందనంత దూరమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వైద్య విద్య ప్రైవేటు చేతుల్లో ఉండటంతో సాధారణ కుటుంబాలపై పెద్ద భారమైందని, ఇప్పుడు ప్రభుత్వమే ఈ ధోరణిని ప్రోత్సహించడం తగదని కొన రఘుపతి పేర్కొన్నారు.అన్ని వర్గాల విద్యార్థులు సమానంగా అవకాశాలు పొందేలా ప్రభుత్వ రంగంలోనే కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అన్ని అనుమతులతోటి చరిత్రలో మొదటిసారి గా వైద్య కళాశాలలు ప్రజల కోసం తీసుకొస్తే, వీటినే నిర్మించలేని వారు, రాజధానిని ఎలా నిర్మించగలరు అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎంతో ఉన్నత ఆశయంతో జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల ని బాపట్ల కు తీసుకువస్తే, దానిని



నేడు ప్రయివేటు వారికి దారదత్తం చేసే స్థితిని బాపట్ల ప్రజానీకం వ్యతిరేకిస్తున్నారని, అవసరమైతే న్యాయ స్థానంలో నైనా ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వ నిర్ణయం పై సవాలు చేస్తామని అన్నారు.ఈ విషయంలో బాపట్ల లో వున్న అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలని రఘుపతి ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు మండల అధ్యక్షుడు ఎం,ఏడుకొండల రెడ్డి జోగి రాజా తదితరులు పాల్గొన్నారు

## వర్షపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి

**తాళ్లపూడి, సెప్టెంబర్6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామపంచాయతీ పరిధిలోని రావూరుపాడులో శనివారం కురిసిన చిన్నపాటివర్షానికే ప్రధాన రహదారి చెరువును తలపిస్తుందని గ్రామ స్తులు, ప్రయాణికులు ఆరోపించారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపో వడంతో వర్షపు నీరు బయటికి వెళ్లే మార్గం లేక నీరు రోడ్డుపై నిలిచిపోయి ప్రవా హంగా మారిపోయింది అని ఆ నీటిలో నడిస్తే రోగాల బారిన పడే అవకాశం ఉందని కావున, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతు న్నారు



## పలు కుటుంబాలను పరామర్శించిన చిరంజీవి నాగ్



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను వైస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు. ఇటీవల వినాయకుని నిమజ్జనంలో జరిగిన దాడి లో రజక కులానికి చెందిన హరిమ్మ మరణించారు .ఆ కుటుంబాన్ని పోలీస్ ఉద్యోగం చేస్తూ అనారోగ్యంతో బాగాది వరహాలు కుమార్తె రాములమ్మ మరణించారు. ఆ కుటుంబాలను శనివారం పరామర్శించిన చిరంజీవి నాగ్ ఆ కుటుంబాలను ఓదార్చి సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రంలో వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు ఎంపీటీసీ కూటికుప్పల సన్యాసి రావు మరియు వైస్సార్ పార్టీ నాయకులు బొడ్డేపల్లి మన్మధ రావు పాల్గున్నారు

## కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్చటం దుర్మార్గపు చర్య.



**పోడూరు, సెప్టెంబర్ 6,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసేందుకు అనేక కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చేయడం దుర్మార్గపు చర్య అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్నేడి వెంకటేశ్వర అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో ఆచంట రామేశ్వర స్వామి సత్రంలో సిఐటియు 5వ మండల మహాసభ నేలపాటి విజయలక్ష్మి, గూడవల్లి బేబీ, కేతా నాగాంజనేయులు అధ్యక్షతన శనివారం జరిగింది . ముందుగా సిఐటియు జెండాను జిల్లా కమిటీ సభ్యురాలు వైట్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై పెట్టే నిర్బంధాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల కార్మికులు శ్రామికులు పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసేది సిఐటియు మాత్రమేనని ఆయన అన్నారు. అనంతరం మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగిశెట్టి గంగారావు, నాయకులు బండి రంగారావు, పి మోహన్ రావు, తలుపురి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, సిర్రా నరసింహమూర్తి, కొండేటి రాఘవులు, మన్నే బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

గుమ్మిడి వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**కాకినాడ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ధర్మవరం గ్రామానికి చెందిన గుమ్మిడి వర తండ్రి స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన,ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ,ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ఎంపిటిసి నానిబిల్లి చంటి కోలా తాతబాబు ,తూపాటి బాబ్జి నల్ల వెంకటేష్ యాళ్ల యేసు దాడి పుత్తర్రావు, దాడి శ్రీను ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ప్రశాంతి నర్సింగ్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు



**కాకినాడ 06(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్తిపాడు ప్రశాంతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు తమ గురువులను సత్కరించారు. విద్యార్థినిలు తమ గురువుల పట్ల గౌరవాన్ని తెలియజేస్తూ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నండూరి శ్రీరామ్మూర్తి , ఉపాధ్యాయులు ఎన్ మురళీ, స్పందన, అరుణ్‌కుమార్, శామ్యూల్లను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు తమకు బోధనలోనే కాకుండా, జీవన విలువల్లోనూ మార్గదర్శకులుగా నిలుస్తున్న గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువుల ఆశీర్వాదంతోనే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుందని, ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని విద్యార్థులు స్పష్టం చేశారు.

# సూర్యలంకలో బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు ప్రారంభం

**జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ మాలకొండయ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు**





**బాపట్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈనెల 26, 27, 28 తేదీల్లో సూర్యలంక, రామాపురం బీచ్‌లలో రాష్ట్ర స్థాయి బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్‌లో వ్యాపారులు, రిసార్టు యాజమాన్యాలతో సమావేశంలో మాట్లాడుతూ, ఈ వేడుకలను పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. వాలీబాల్, కోకో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడలతో పాటు హెలికాప్టర్ విన్యాసాలు, స్పీడ్ బోట్స్ ఆకర్షణగా ఉండనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం,4 కోట్ల రూపాయల నిధులు కేటాయించగా, కేంద్రం 97.52 లక్షలు విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ, సూర్యలంక, రామాపురం బీచ్‌లను మరో గోవాగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చేనేత వస్త్రాలు, స్థానిక ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు రావడానికి బీచ్ ఫెస్టివల్ దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

# కమిషన్ల కోసమే ప్రవేటీకరణ

- వైద్య కళాశాలల ప్రవేటీకరణకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- పీపీపీ పద్ధతి ద్వారా వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ
- పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం ,వైద్యవిద్యా దూరం.
- ప్రజల చెంతకు వైద్యాన్ని తీసుకువచ్చిన ఘనత శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డిదే



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రంగాలను ప్రైవేటీకరణ చేసే దిశగా ముందుకు సాగుతుందని వైసిపి యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ ఆరోపించారు. దానిలో భాగంగానే రాష్ట్రంలో ఉన్న వైద్య కళాశాలను పిపిపి పద్ధతి ద్వారా ప్రైవేటీకరణ చేయడానికి క్యాబినెట్లో నిర్ణయం తీసుకునే చర్యను తీవ్రంగా ఖండిస్తు ఆమదాలవలస లో తన నివాసం వద్ద విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయంలో రాష్ట్రంలో సుమారు 17 మెడికల్ కాలేజీలకు అంకురార్పణ చేసి సంకల్పబలముతో మెడికల్ కాలేజిల నిర్మాణలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణంలు ద్వారా జగన్మోహన్ రెడ్డికి పేరు వస్తుందని , విద్య ద్వారా పేదవాడు అభ్యున్నతి సాధిస్తే రాబోయే రోజుల్లో ధన ప్రవాహంతో రాజకీయాలు చేయలేము అనే దురుద్దేశంతోనే నేడు మెడికల్ కాలేజ్ ను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్ప బలంతో జగన్ అన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక డాక్టర్లను ఏర్పాటు చేసి గడప వద్దకే వైద్యాన్ని అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడికి సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించేందుకు గత వైసిపి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేసిందన్నారు. వైద్య ,ఆరోగ్య రంగంలో చంద్రబాబు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ,రాష్ట్ర ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని హితవు పలికారు

# పల్లెకు పోదాం. కార్యక్రమం



**స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు. గారుస్పెషల్ ఆఫీసర్ తులసి దేవి గారు వీరి ఆధ్వర్యంలో**









**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి సెప్టెంబరు 06** మండలంలో పల్లెకు పోదాం కార్యక్రమం రత్నపల్లి నార్లాపురం వెల్దుర్తి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. వెల్దుర్తి పల్లెకు పోదాం కార్యక్రమానికి స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హై స్కూల్ లను తనిఖీ చేయడం జరిగింది అక్కడ వసతులను అడిగి తెలుసుకున్నాడు. మరియు సచివాలయం అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది. వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ వసతులను అడిగి తెలుసుకున్నారు అక్కడ వాటర్ సమస్య ముఖ్యంగా నానాటికి రోగులు ఎక్కువ కావడంతో 30 పడకలు చాలడం లేదని రోగులు ఎక్కువ అవ్వడంతో వంద పడకల ఆసుపత్రిగా చేయాలని, అక్కడ రోగులకు మందులు బయటికి రాసిస్తున్నారు, ఇక్కడే మందులు ఇవ్వాలని డాక్టర్లతో మాట్లాడడం జరిగింది ఆయన వెంట వచ్చిన తెలుగుదేశం నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు మరియు పలుచోట్ల ఆయన సందర్శించి అడిగి తెలుసుకున్నాడు. వెల్దుర్తిలో కొత్తగా కట్టిన ట్యాంక్ మంచినీరు ఎక్కడం లేదని నీటిని ట్యాంక్ కి ఎక్కించాలని వారు తెలిపారు మరియు రత్నాపల్లి నార్లాపురంలో, గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ తులసీదేవి గారు పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి గ్రామ సర్పంచు టిడిపి నాయకులు పాల్గొని అంగన్వాడి సెంటర్లును తనిఖీ చేశారు అంగన్వాడి సెంటర్ లో నుంచి పౌష్టిక ఆహారము ఇవ్వబడుతుంది గర్భిణీలకు బాలింతలకు ఇమ్యూనిటీ పెరగాలని వారితో మాట్లాడడం జరిగింది యూనిటీగా ఉండి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు సందర్శించి వాటిని ఎలా చేయాలో ప్రజలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# బాపట్లలో గణేశ నవరాత్రి అన్నదానంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్డులో పెద్ది సుబ్రహ్మణ్యం, బ్రదర్స్ ఆధ్వర్యంలో 21వ గణేష్ నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.మహోత్సవ మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. తరువాత అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించి, సన్మానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం విశేషంగా జరిగే గణేష్ నవరాత్రి మహోత్సవాలు బాపట్ల పట్టణానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయని, ఈ ఉత్సవాల ద్వారా సామాజిక ఐక్యత, భక్తి, సేవా భావం మరింత బలపడుతున్నాయని తెలిపారు . భక్తులకు అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని, సమాజంలో ప్రతి ఒక్కరు ఇటువంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో గణేష్ మండపాలు భక్తుల రాకతో సందడిగా మారి పండుగ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది సుబ్రహ్మణ్యం అండ్ బ్రదర్స్ కుటుంబ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు అఖిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కాకినాడ 06(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు అఖిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్కూల్ చైర్మన్ ఇనకోటి గంగాధర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఐలాజ్ కమిటీ సభ్యులు అడ్వకేట్ బుగత శివ హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమాజ నిర్మాణంలో ఉన్న పాత్రను ప్రసంగకులు ప్రస్తావించారు. విద్యార్థుల భవిష్యత్‌ను మలిచే శక్తి గురువులదేనని, వారి సేవలను గుర్తించి ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో గురువులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి వారి సేవలను కొనియాడారు.

## యాజలిలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**



**బాపట్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.కమిటీ సభ్యులుగా ఇక్కుర్తి చక్రపాణి, పంద్రబోయిన నాగేశ్వరమ్మ, దామర్ల జ్యోతి, తలపల పోలమ్మ, మాచవరపు సుబ్బారావు, ఓగేటి ప్రణవమూర్తి, ఏపూరి రమేష్, ఏలూరి నాగేశ్వరరావు, చదలవాడ లక్ష్మీ తిరుపతమ్మ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బీజేపీ నాయకులు పరిమి సాయిబాబు, అలాగే తెలుగు దేశం జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నమస్తే ప్రోగ్రాం ప్రారంభం



**బద్వేల్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబడిన నమస్తే ప్రోగ్రాం శనివారం నాడు మున్సిపల్ మీటింగ్ హాల్ నందు బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి గారు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎలాంటి ఆదరణకు నోచుకోని వ్యర్థ పదార్థాలు సేకరించే వ్యక్తుల శ్రేయస్సు కోసం ఈ నమస్తే ప్రోగ్రాం అనేది ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వ్యర్థ పదార్థాలు అయినటువంటి ప్లాస్టిక్, చిక్కెంటుకలు మరియు చెత్త మొదలగు పదార్థాలను సేకరించి వ్యాపారం చేసుకునేటువంటి వ్యక్తులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మీ జీవితాలలో మెరుగైన మార్పులు కొరకు మీరందరూ కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ స్టేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ నమస్తే ప్రోగ్రాము ఉమ్మడి కడప జిల్లాలో మొట్టమొదటి సారిగా బద్వేల్ మున్సిపాలిటీలో ప్రారంభం చేసినందుకు మున్సిపల్ కమీషనర్ గారికి నవజీవన్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మారుతి ప్రసాద్ రావు గారు తెలియజేశారు.

## మోడీతో లోకేశ్ భేటీలు..కధ అదేనా

**విజయవాడ :** ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది.

# తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా

# ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం :** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్‌ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్‌ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణలో తొలి అడుగు

# హైదరాబాద్‌కు సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్!

**హైదరాబాద్ :** కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ కు వచ్చారు.కోఠిలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమే. ఎన్డి ఎస్ఏ, రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్, అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదన లు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్ డి ఎస్ఏ, రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.



**ఎవరీ ప్రవీణ్ సూద్**

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. . ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ, కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి..ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ సివిల్స్, పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.వివిధ హోదాల్లో:ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీన్ సూద్ సొంతం.

## రంగధాముని చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు వినాయక నిమజ్జనాలు జరుగుతున్న రంగధాముని చెరువును పరిశీలించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాధులు గంగమ్మ గుడి కి చేరుతున్న సందర్భంగా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నిమజ్జనం అయిన వినాయకుల తొలగింపు తో పాటు వ్యర్థాలను తీసివేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బందిని ప్రశంసించారు. ఈరోజు సుమారు 5 వేలకు పైగా వినాయక నిమజ్జలాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ముగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు

## ఈసారి రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు



.అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం ఈసారి రికార్డు ధర పలికింది.. లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హోరాహోరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.

## 35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ



**హైదరాబాద్ :** బాలాపూర్ గణేష్ లడ్డూను రూ. 35 లక్షలకు లింగాల దశరథ్ గౌడ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి దక్కించుకున్నారు. 2024లో రూ. 30.01 లక్షలకు కొలన్ రామిరెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఐదు లక్షలు ఎక్కువగా వేలం నమోదు అయింది. కర్మాన్ ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ సారి వేలంతో ఆయనతోపాటు మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), అర్బన్ గ్రూప్ సామ ప్రణీత్ రెడ్డి (ఎల్బీ నగర్) , కంచర్ల శివారెడ్డి (కర్మాన్‌ఘాట్) , సామ రాంరెడ్డి (దయా, కొత్తగూడెం, కందుకూరు) , పీఎస్‌కే గ్రూప్ (హైదరాబాద్) , జిట్టా పద్మా సురేందర్ రెడ్డి (చంపాపేట్) కూడా వేలంలో పాల్గొన్నారు. అయితే వీరందరూ..35 లక్షలకు రాగానే ఆగిపోయారు. లింగాల దశరథ్ గౌడ్ విజేతగా నిలిచారు. ఇతర చోట్ల లడ్డూలు దక్కించుకున్న వారు తర్వాత ఏడాది.. వినాయక చవితి నాటికి చెల్లిస్తారు. కానీ బాలాపూర్ లడ్డూ దక్కించుకున్నవారు అప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి. దశరథ్ గౌడ్ బాలాపూర్ ఉత్సవ కమిటీ అప్పటికప్పుడు డబ్బులు చెల్లించారు. గణేష్ లడ్డూ వేలం 1994లో మొదలైంది. అప్పటి నుంచి ఇది హైదరాబాద్‌లోని గణేష్ ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంప్రదాయంగా మారింది. తొలి వేలంలో లడ్డూ కేవలం రూ. 450కి వేలం వేయగా అది అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది రూ.35 లక్షలకు చేరింది. ఈ లడ్డూ సంపద, శ్రేయస్సు, వ్యాపార విజయాన్ని తెచ్చిపెడుతుందని భక్తులు, వ్యాపారవేత్తలు నమ్ముతారు. ఈ నమ్మకం కారణంగా వేలంలో పోటీ ఏటా పెరుగుతోంది.వేలం ముగిసిన వెంటనే .. బాలాపూర్ గణేష్ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు శోభాయాత్ర ప్రారంభించారు. బాలాపూర్ లడ్డూ వేలం కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు, ఇది సామాజిక, రాజకీయ ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. వేలంలో పాల్గొనే బిడ్డర్లు తమ సామాజిక హోదాను, వ్యాపార శక్తిని చాటుకునే అవకాశంగా దీనిని భావిస్తారు. ఈ సంప్రదాయం హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గతంలో బాలాపూర్ లడ్డూనే అధిక ధరకు పాడుకునేవారు. తర్వాత వివిధ ప్రాంతాల్లో లడ్డూ వేలం అనేది ఓ సంప్రదాయంగా మారింది. దాదాపుగా అన్ని గణేష్ మండపాల్లో ఇప్పుడు లడ్డూ వేలం వేస్తున్నారు. కొన్ని ధనవంతులు ఉండే కమ్యూనిటీల్లో లడ్డూ వేలం సరికొత్త రికార్డులుసృష్టిస్తోంది. రిచ్ మండ్ విల్లాస్ లో లడ్డూను ఓ వ్యాపారి రెండు కోట్లకుపైగా మొత్తానికి దక్కించుకున్నారు. అలాగే మైహోం భూజా అపార్టుమెంట్ కాంప్లెక్స్ లో రూ. 51 లక్షలకు దక్కించుకున్నారు. ఈ ట్రెండ్ అన్ని చోట్లా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గణేష్ లడ్డూలు తమకు సిరి సంపదలు తెస్తాయని భక్తులు గట్టి నమ్మకంతో ఉన్నారు.

## నిమజ్జనోత్సవాలు భేష్...

**జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు**

**శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు**

**ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ :** గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా క్రుతజ&ఝుతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

## పేదలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

**-మంథనిలో మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం**



**మంథని :** పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జిఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జిఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్, నారమల్ల కృష్ణ, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుల్లి- తేనె కలిపి తింటే ఏమవుతుంది?



వెల్లుల్లి, తేనె రెండింటికీ యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ప్రతి ఉదయం తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా జలుబు, గొంతు నొప్పి, తరచుగా వచ్చే జ్వరం వంటి సమస్యల నుండి రక్షణ లభిస్తుంది. జీర్ణవ్యవస్థ – జలుబు : వెల్లుల్లి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణమవడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. తేనెలో ఉండే మంచి బ్యాక్టీరియా కడుపు సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. ఈ మిశ్రమం ఒక సహజమైన కఫహరమైనదిగా పనిచేస్తుంది. ఇది శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. సైనస్‌లు, చెస్ట్ కంజెషన్‌ను తగ్గిస్తుంది. అంతేకాకుండా తేనె గొంతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: ఆయుర్వేదంలో వెల్లుల్లిని గుండెకు ఎంతో మేలు చేసేదిగా భావిస్తారు. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ధమనులను శుభ్రంగా ఉంచుతుంది. రక్తాన్ని పలచుగా చేసి అడ్డంకులను నివారిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. శక్తిని అందిస్తుంది : తేనె తక్షణ శక్తిని అందిస్తుంది. వెల్లుల్లి రక్త ప్రసరణను మెరుగుపరిచి శరీరం మొత్తానికి ఆక్సిజన్‌ను అందిస్తుంది. రెండింటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. గోరువెచ్చని నీటితో తీసుకుంటే జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎలా తీసుకోవాలి: తాజా వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి శుభ్రం చేయండి. ఈ రెబ్బలను ఒక శుభ్రమైన గాజు కూజాలో వేయండి. వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా మునిగిపోయేలా తగినంత తేనెను పోయండి. కూజాను మూత పెట్టి గది ఉష్ణోగ్రత వద్ద 7 నుండి 10 రోజులు ఉంచాలి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి తినవచ్చు. పిల్లలు, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తీసకోకూడదు.


## కాఫీ తాగుతూ ఈ ఆహారాలు తింటున్నారా?





కాఫీని ఇష్టంగా దానిని ఆస్వాదిస్తూ త్రాగే వ్యక్తులు ఉంటారు. కొంతమంది సమయం గడపడానికి దీనిని తాగుతారు. ఉదయం లేదా సాయంత్రం అయినా ఒక కప్పు కాఫీ తాగితే ఒత్తిడి తగ్గుతుందని భావిస్తారు. ఆఫీసులో అయినా.. ఇంట్లో లేదా విదేశాలలో అయినా చాలా మంది కాఫీ తాగకుండా రోజు గడవదని భావిస్తారు. మితంగా కాఫీ తాగడం మంచిది. పోషకాహార నిపుణులు కాఫీ తాగడానికి ముందు లేదా తరువాత కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తీసుకోకూడదని సలహా ఇస్తారు. ఎందుకంటే కాఫీలోని కొన్ని అంశాలు ఆహారంలోని పోషకాలను గ్రహించడాన్ని నిరోధిస్తాయి. మీరు కూడా కాఫీ ప్రియులైతే కాఫీతో పాటు కొన్ని రకాల ఆహారాన్ని తీసుకోకూడదు. అవి ఏమిటంటే.. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ ఉండాల్సిందే. కొంతమందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ పోషకాహార నిపుణులు చక్కెర లేదా పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని సిఫార్సు చేస్తున్నారు. కాఫీ తాగే ముందు లేదా తర్వాత కొన్ని ఆహారాలు తినకూడదని కూడా హెచ్చరిస్తున్నారు. ద్రాక్ష, నారింజ వంటి సిట్రస్ పండ్లను కాఫీతో కలిపి తినకండి. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాఫీతో రెడ్ మీట్ తినవద్దు లేదా తిన్న తర్వాత కాఫీ తాగవద్దు. ఎందుకంటే ఈ పానీయం మాంసం జీర్ణం కావడాన్ని ఆలస్యం చేస్తుంది. కనుక రెడ్ మీట్, కాఫీ రెండింటినీ ఎప్పుడూ కలిపి తీసుకోవద్దు. అయితే, మీరు తాగవలసి వస్తే బ్లాక్ కాఫీ తాగవచ్చు. కానీ పాలతో కలిపి కాఫీ తాగవద్దు. ఎందుకంటే పాలతో కాఫీ తాగడం వల్ల పాలలోని కాల్షియం శోషణకు ఆటంకం కలుగుతుంది. స్నాక్స్, జంక్ ఫుడ్ లేదా వేయించిన ఆహారాలు తిన్న తర్వాత వెంటనే కాఫీ తాగవద్దు. ఇది అనవసరమైన కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది. అలాగే, తృణధాన్యాలు తిన్న తర్వాత కాఫీ తాగడం మంచిది కాదు. ఇది తృణధాన్యాలలో ఉండే విటమిన్లు, ఖనిజాలను సరిగ్గా గ్రహించకుండా నిరోధిస్తుంది. కనుక కాఫీ తాగేటప్పుడు ఈ ఆహారాలను తినవద్దు.

## రాత్రిపూట అస్సలు నిద్ర పట్టడం లేదా?



ప్రతి మనిషికి నిద్ర చాలా ముఖ్యం. కానీ యాంత్రిక జీవనశైలి మధ్య, కొంతమందికి నిద్రించడానికి సమయం దొరకదు. మరికొంత మంది జీవితంలో అధిక ఒత్తిడి కారణంగా సరైన నిద్ర పట్టదు. అలసిపోయినప్పటికీ వారి మనస్సు ప్రశాంతంగా ఉండదు. వారు రాత్రంతా గందరగోళంగా ఉంటారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది నిద్ర మాత్రలు తీసుకుంటారు. ఈ మందులు ఏదో ఒక రోజు శరీరంపై దుష్ప్రభావాలను కలిగిస్తాయి. కానీ కొన్ని సహజమైన, సురక్షితమైన మూలికలను తీసుకోవడం ద్వారా మీరు రాత్రిపూట ప్రశాంతమైన నిద్ర పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవును, ప్రతి రాత్రి పడుకునే ముందు కొన్ని రకాల ఆకులను తినడం ద్వారా మీరు మంచి నిద్ర పొందవచ్చు. తులసి ఆకులు: తులసి ఆకులు నిద్రను ప్రేరేపించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. రాత్రి పడుకునే ముందు 4–5 తులసి ఆకులను నమలడం లేదా తులసి టీ తాగడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మీరు త్వరగా నిద్రపోతారు. వేప ఆకులు: వేప ఆకులు శరీరం లోపల ఉన్న విష పదార్థాలను తొలగిస్తాయి. వ్యర్థాలను తొలగించడంతో పాటు, హాయిగా నిద్రపోవడానికి కూడా సహాయపడతాయి. వేప టీ తాగడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. నిద్రలేమి నుండి ఉపశమనం లభిస్తుంది. పుదీనా ఆకులు: పుదీనా ఆకుల శీతలీకరణ ప్రభావం మనస్సు,నరాలకు విశ్రాంతినిస్తుంది. పుదీనా ఆకులు తినడం లేదా దాని టీ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. ఇది గాఢ నిద్ర పొందడానికి సహాయపడుతుంది. సెలెరీ ఆకులు: సెలెరీ ఆకులు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తాయి. కడుపు తేలికగా, మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు, నిద్ర స్వయంచాలకంగా త్వరగా రావడం ప్రారంభమవుతుంది. బ్రాహ్మి ఆకులు: ఆయుర్వేదంలో బ్రాహ్మి ఆకులు మనసును ప్రశాంతపరిచే ఔషధంగా పరిగణించబడతాయి. ఇవి మానసిక అలసట, ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇది రాత్రిపూట మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుంది. అశ్వగంధ ఆకులు: అశ్వగంధ ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. దీని ఆకులు తినడం వల్ల సహజంగానే హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.

## ఆరోగ్యం గురించి గోర్లే చెబుతాయ్..



ఆరోగ్యకరమైన గోరు లేత గులాబీ రంగులో ఉంటుంది.. గోర్లు దృఢమైన నిర్మాణాన్ని కలిగి ఉంటాయి.. చేతుల వేళ్లు, కాలి వేళ్ల చివరన ఉండే గోర్లు.. శరీరంలోని నిర్జీవ కణాలతో తయారవుతాయి.. కానీ మీరు గోర్లలో ఏదైనా తేడా లేదా మార్పును చూడటం ప్రారంభించినప్పుడు, మీరు ఆరోగ్యంగా లేరని అర్థం చేసుకోవాలి.. వాస్తవానికి గోర్లు చేతుల అందాన్ని పెంచుతాయి.. అంతేకాకుండా అవి మీ ఆరోగ్య స్థితిని కూడా తెలియజేస్తాయి. అవును, గోళ్లలో కనిపించే వివిధ మార్పులు ఏదో ఒక వ్యాధికి సంకేతం. కానీ సాధారణంగా చాలా మంది వాటిపై శ్రద్ధ చూపరు. కానీ గోళ్లపై కనిపించే మార్పులను పొరపాటున కూడా విస్మరించకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఏదైనా పోషకం లోపం ఉన్నప్పుడల్లా, అది మన గోళ్లను నేరుగా ప్రభావితం చేస్తుంది.. ఆ తర్వాత లేత గులాబీ రంగులో కనిపించే గోళ్లలో మార్పులు కనిపించడం ప్రారంభిస్తాయి. కొంతమంది గోళ్లపై తెల్లటి మచ్చలు ఉంటాయి.. మరికొందరి గోళ్లు విరిగిపోవడం.. పగుళ్లు రావడం ప్రారంభిస్తాయి. మీకు కూడా అలాంటి సమస్య ఉంటే, ఈ కథనం మీ కోసమే. గోళ్లపై కనిపించే వివిధ గుర్తులు ఏ వ్యాధిని సూచిస్తాయి..? గోర్లు తప్పు దిశలో పెరగడం శరీరంలో పోషకాలు లేకపోవడాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు, గోర్లు బయటికి పెరుగుతుంటే, శరీరంలో ఐరన్ లోపం ఉండవచ్చు. మరోవైపు, గోర్లు లోపలికి తిరుగుతుంటే, గుండె సంబంధిత సమస్య ఉండవచ్చు. కొన్నిసార్లు హార్మోన్ల అసమతుల్యత కారణంగా గోళ్లు అసాధారణంగా పెరుగుతాయి. మరోవైపు, మీ గోర్లు చాలా సన్నగా ఉండి సులభంగా విరిగిపోతే, శరీరంలో విటమిన్ బి12 లోపం ఉండవచ్చు. దీని కోసం, మీరు మీ ఆహారంలో విటమిన్ బి12 అధికంగా ఉండే పదార్థాలను చేర్చుకోవాలి. మాంసం, గుడ్లు – పాల ఉత్పత్తులు వంటివి ఆహారంలో చేర్చుకోవాలి.. గోర్లు పసుపు రంగులోకి మారడం కూడా సాధారణ సమస్య కాదు. దానిని విస్మరించే పొరపాటు అస్సలు చేయకండి. గోర్లు పసుపు రంగులోకి మారడం మధుమేహం, కాలేయ సమస్యలు వంటి అనేక శారీరక సమస్యలకు కారణం కావచ్చు.. శ్వాసకోశ వ్యాధులకు కూడా సంకేతం కావచ్చు. గోళ్లపై అలాంటి మార్పులు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. గోర్లు విరగడం అనేది ఒక సాధారణ సమస్య.. కానీ కొన్ని వ్యాధులలో కూడా ఇది జరుగుతుంది. ఉదాహరణకు, థైరాయిడ్ గోర్లు విరగడానికి కారణమవుతుంది. అదే సమయంలో, శరీరంలో కాల్షియం – ప్రోటీన్ లేకపోవడం వల్ల కూడా గోర్లు త్వరగా విరిగిపోతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు మీ ఆహారంలో ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవాలి, దీని కోసం మీరు మాంసం, గుడ్లు, చేపలు, గింజలు, పప్పుధాన్యాలు.. కొన్ని కూరగాయలు, పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. గోళ్లపై తెల్లని మచ్చలు మూత్రపిండాలు, జ్వరం వంటి సమస్యలకు సంకేతం కావచ్చు. అంతేకాకుండా, శరీరంలో ఐరన్, జింక్ లేకపోవడం వల్ల కూడా గోళ్లపై తెల్లని మచ్చలు కనిపిస్తాయి. దీని కోసం ఐరన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మచ్చలు ఎక్కువ కాలం ఉంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది. సాధారణంగా గోర్లు లేత గులాబీ రంగులో ఉంటాయి. కానీ గోళ్ల రంగు మారుతుంటే ఇది సాధారణ సమస్య కాదు. మీ శరీరంలో విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్ లోపం ఉండే అవకాశం ఉంది. శరీరంలో సరైన రక్త ప్రసరణ ఉన్నప్పటికీ గోళ్ల రంగు మారుతుంది. అటువంటి పరిస్థితిలో, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడానికి ప్రయత్నించండి. రక్త ప్రసరణను పెంచడానికి, మీరు వెల్లుల్లి, ఉల్లిపాయ, ఆపిల్, దోసకాయ, బ్రోకలీ, చేపలను తినవచ్చు.. మీకు ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందడం మంచిది..

### కొబ్బరితో ఆరోగ్య సమస్యలకు చెక్



కొబ్బరిలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉన్నాయి. కనుక దీనిని సూపర్ ఫుడ్ అంటారు. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి శక్తిని అందిస్తాయి. అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ముఖ్యంగా కొబ్బరిని ఖాళీ కడుపుతో తింటే..మరింత అధికంగా ప్రయోజనాలు లభిస్తాయి. ఆయుర్వేదంలో కూడా కొబ్బరి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వంతో బాధపడేవారు ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరిని ఖచ్చితంగా తినాలి. కొబ్బరిలో మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్ ఉన్నాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. కొవ్వును కాల్చడానికి సహాయపడతాయి. ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గవచ్చు. కొబ్బరిలో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరిని తినడం వలన శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటును సమతుల్యం చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటారు. దీనిలో ఉండే ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్షణ శక్తిని అందిస్తాయి. అలసట త్వరగా రాకుండా నిరోధిస్తుంది. కొబ్బరి తినడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. ఇది చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు బలంగా, మెరుస్తూ ఉంటుంది. ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణక్రియ, బరువు తగ్గడానికి సహాయపడటమే కాదు రోగనిరోధక శక్తి , గుండె ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# బిజినెస్

## టాటా కార్లపై రూ. 1.55 లక్షల వరకు తగ్గింపు




తాజాగా ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 రేట్ల తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తూ ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ శుక్రవారం తన వాహనాలపై భారీ తగ్గింపు వివరాలను ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాల ధరలను రూ. 75,000 నుంచి రూ. 1.55 లక్షల వరకు తగ్గించినట్టు తెలిపింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, టాటా చిన్న కార్లలో టియాగో మోడల్‌పై రూ. 75 వేలు, టిగోర్‌పై రూ. 80 వేలు, ఆల్ట్రోజ్‌పై రూ. 1.10 లక్షలు తగ్గించింది. కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పంచ్ కారుపై రూ. 85 వేలు, నెక్సాన్‌పై రూ. 1.55 లక్షలు తగ్గించింది. మిడ్-సైజ్ ఎస్‌యూవీలలో కర్వ్‌పై రూ. 65 వేలు, ప్రీమియం ఎస్‌యూవీ విభాగంలో హారియర్‌పై రూ. 1.40 లక్షలు, సఫారీపై రూ. 1.45 లక్షలు తగ్గించింది. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేస్తామని టాటా మోటార్స్ ప్యాసింజర్ విభాగం ఎండీ శైలేష్ చంద్ర వెల్లడించారు.

## భారత్‌లో యాపిల్ రికార్డు స్థాయి అమ్మకాలు



దేశంలో టెక్ దిగ్గజం యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 9 బిలియన్ డాలర్ల(రూ. 79.44 వేల కోట్ల)కు చేరుకున్నాయి. మొత్తం అమ్మకాల్లో కంపెనీ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐఫోన్ ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి.దీని తర్వాత మ్యాక్‌బుక్ కంప్యూటర్‌లకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశీయ మార్కెట్లో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కంపెనీ రిటైల్ స్టోర్ల సంఖ్యను వేగంగా పెంచుతోంది. ఇదే సమయంలో స్థానిక ఉత్పత్తిని పెంచడం, విడిభాగాల విషయంలోనూ స్థానికంగా సోర్సింగ్ చేస్తుండటంతో డిమాండ్‌కు తగిన స్థాయిలో మార్కెట్లో ఐఫోన్‌ల లభ్యత అమ్మకాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడ్డాయి. యాపిల్ తయారీకి సంబంధించి భారత్‌కు కీలక కేంద్రంగా ఎంచుకుంటోంది. ప్రస్తుతం ప్రతి ఐదు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లోనే తయారవుతోంది. కంపెనీ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, మనదేశంలోనే ఐదు ప్లాంట్లలో ఉత్పత్తిని విస్తరించింది. ఈ పరిణామాలే యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగేందుకు మద్దతిచ్చాయి. రిటైల్ స్టోర్ల సంఖ్యను పెంచుతూనే, స్థానిక డిమాండ్ ఆధారంగా కంపెనీ భారత మార్కెట్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్?

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొన్నేళ్లలో మరో ఘనత సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద సంస్థ సీఈవోగా ఆయనకు భారీ మొత్తం సమకూరనుంది. దీంతో ఆయన సంపద భారీగా పెరగనుంది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ ఇప్పటికే తొలి స్థానంలో ఉన్నారు. ఎలోన్ మస్క్ కు టెస్లా భారీ ఆఫర్ ఇచ్చింది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం, అమెరికన్ కంపెనీ టెస్లా తదుపరి జజూా గా కొనసాగడానికి, కంపెనీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ఎలోన్ మస్క్ కు ఇచ్చిన జీతం ఆఫర్ విలువ 1 ట్రిలియన్ డాలర్లు (సుమారు రూ.83,00,000 కోట్లు) అని చెబుతారు. ఇప్పటివరకు చరిత్రలో ఇదే అతిపెద్ద జజూా జీతం ప్యాకేజీ అవుతుందట. ఈ ఆఫర్ 10 సంవత్సరాలకు అందించింది. కానీ ఈ భారీ మొత్తాన్ని మస్క్‌కు ఒకేసారి ఇవ్వరు. దీని కోసం అతను టెస్లా



అనేక రంగాలలో గొప్ప విజయాన్ని సాధించేలా చేయాలి. ముఖ్యంగా కంపెనీ కొత్త "రోబోటాక్సీ" వ్యాపారాన్ని వేగంగా విస్తరించాలి. కంపెనీ మార్కెట్ విలువను నేటి దాదాపు 1 ట్రిలియన్ డాలర్ల నుండి కనీసం 8.5 ట్రిలియన్ డాలర్లకు పెంచాలి. ఈ ప్రణాళిక ప్రకారం, మస్క్ అన్ని లక్ష్యాలను సాధిస్తే అతను మిలియన్ల కొద్దీ టెస్లా షేర్లను పొందుతాడు. దీని వలన కంపెనీలో అతని వాటా 25% కి పెరుగుతుంది. భవిష్యత్తులో కంపెనీ దిశపై బలమైన నియంత్రణను కొనసాగించగలగడానికి టెస్లాలో తనకు అలాంటి వాటా కావాలని ఎలోన్ మస్క్ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించాడు. ఈ జీతం ఆఫర్‌ను అతని 2018 ప్యాకేజీతో పోల్చి చూస్తే అది దాదాపు విలియన్ల 50 బిలియన్ల (సుమారు 4 లక్షల కోట్లు). దీనిని ఇటీవల కోర్టు తిరస్కరించింది. కానీ టెస్లా బోర్డు ఇప్పుడు మస్క్‌ను కొత్త, మరింత ప్రభావవంతమైన మార్గాల్లో కంపెనీకి అనుబంధంగా ఉంచడానికి ప్రయత్నిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ ప్రతిపాదనలో మస్క్ కంపెనీ భవిష్యత్ జజూా ని ప్లాన్ చేయడంలో చురుకైన పాత్ర పోషించాల్సిన షరతు కూడా ఉంది. ఈ ప్యాకేజీలో చివరి భాగాన్ని పొందడానికి అంటే మస్క్ డబ్బు సంపాదించడానికి మాత్రమే కాకుండా కంపెనీ తదుపరి తరాన్ని సిద్ధం చేయడానికి కూడా దోహదపడాలి.

# బెంజ్‌కు, హవాయి చెప్పులకు ఒకే పన్ను కుదరదు

ఇటీవల ప్రకటించిన కొత్త జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో 'ఒకే దేశం-ఒకే రేటు' అంశంపై మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ వైధ్యమైనదని, అందరికీ ఒకే పన్ను రేటు అసాధ్యమని స్పష్టం చేశారు. సామాన్యులపై పన్నుల భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో జీఎస్టీ వ్యవస్థలో తాజా సవరణలు తెచ్చినట్టు చెప్పారు. వన్ నేషన్-వన్ ట్యాక్స్ మంచి ఆలోచన అయినప్పటికీ, ఆచరణలో వీలుపడదు. దేశంలోని పౌరులందరూ ఒకే స్థాయిలో అభివృద్ధి కానప్పుడు ఒకే పన్ను విధానం అమలు చేయడం అన్యాయం అవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకటే పన్ను విధించడం సాధ్యమేనా? మనదేశ వైవిధ్యానికి అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులు కట్టగలవు, మిగిలిన రంగాలకు అధిక పన్నులు భారంగా మారుతాయి. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగితేనే ఒకే పన్ను విధానం సాధ్యపడుతుందని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, నిర్మలా సీతారామన్ ఈ ఆలోచనను పూర్తిగా తోసిపుచ్చలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సమంగా మారితే, అందరి ఆదాయాలు పెరిగినప్పుడు ఏకరీతి జీఎస్టీ రేటు ఆచరణలోకి రావొచ్చని అన్నారు. బహుశా మనదేశం పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు, అది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలను నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. గతంలో జీఎస్టీ వ్యవస్థను గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని హేళన చేశారు. వారే ఇప్పుడు పన్ను సంస్కరణల క్రెడిట్ కోరుకుంటున్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్రాలకే కాదు కేంద్రానికి కూడా కొంత ఆదాయ నష్టం ఉంటుంది. తమ ప్రభుత్వం పౌరుల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆ తర్వాతే ఆదాయమని అన్నారు. ఈ క్రమంలో జీఎస్టీ 3.0 సంస్కరణలు కూడా ఉంటాయని నిర్మలా సీతారామన్ సంకేతమిచ్చారు. 2017లో జీఎస్టీ 1.0 దేశవ్యాప్తంగా ఒకే దేశం-ఒకే పన్ను నినాదంతో వచ్చింది, తాజాగా జీఎస్టీ 2.0 పన్ను రేట్లను సరళతరం చేసే లక్ష్యంతో తెచ్చాం. భవిష్యత్తులో జీఎస్టీ 3.0 కూడా ఉండొచ్చని అన్నారు. జీఎస్టీ 3.0లో జీఎస్టీ 2.0లో సాధించిన సరళమైన పన్ను నిర్వహణను కొనసాగిస్తూనే, దాన్ని మరింత మెరుగుపరిచేలా



చేస్తామని తెలిపారు. మరో మాటలో చెప్పాలంటే.. జీఎస్టీ 3.0 స్థిరమైన, న్యాయబద్ధమైన, మరింత సులభమైన పన్ను వ్యవస్థ ఉండేలా చూస్తామన్నారు. గందరగోళం లేకుండా, చిన్న వ్యాపారులపై భారం పడకుండా పన్నులను సరళంగా ఉంచడమే దీని లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆల్ టైమ్ భారత టీ20 జట్టు.. సెహ్వాగ్, గౌతీకి నో ఛాన్స్! కెప్టెన్ ఎవరంటే?

భారత మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ ఆల్‌టైమ్ ఇండియా టీ20 ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాల వంటి స్టార్ క్రికెటర్లకు కార్తీక్ చోటు ఇచ్చాడు. అదేవిధంగా యువ ఆటగాడు అభిషేక్ శర్మకు ఛాన్స్ ఇచ్చాడు. ఈ జట్టు కెప్టెన్‌గా ధోనిని డికే ఎంపిక చేశాడు. కార్తీక్ ఇటీవలే క్రిక్‌బజ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా టీమిండియా ఆల్‌టైమ్ టీ20 ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని హోస్ట్ అడిగాడు. "అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో గత రెండేళ్లగా దుమ్ములేపుతున్న ఆటగాడితో నా ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రారంభిస్తాను. అతడు యువ బ్యాటర్ అభిషేక్ శర్మ. అభిషేక్‌కు అద్భుతమైన టాలెంట్ ఉంది. భవిష్యత్తులో అతడు సూపర్ స్టార్ అవుతాడు. టీ20 ఫార్మాట్‌కు అతడి సరిగ్గా సరిపోతాడు. అభి బంతితో కూడా




రాణించగలడు. నా జట్టులో అభిషేక్‌తో పాటు రోహిత్ శర్మను ఓపెనర్లగా ఎంచుకుంటాను. మూడు, నాలుగు స్థానాల్లో కోహ్లి, సూర్యకు ఛాన్స్ ఇవ్వాలనకుంటున్నాను. ఐదో స్థానంలో యువరాజ్ సింగ్.. ఆల్‌రౌండర్లగా హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌కు చోటు ఇస్తాను. వికెట్ కీపర్‌గా ధోనిని ఫిక్స్ చేస్తాను. అంతేకాకుండా నా ఆల్‌టైమ్ జట్టుకు ధోనినే కెప్టెన్. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి అవకాశమిస్తాను. చివరగా ఫాస్ట్ బౌలర్ల కోటాలో జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్‌కు కుమార్‌లకు ఛాన్స్ ఇస్తానని" కార్తీక్ పేర్కొన్నాడు. కాగా తొట్ట తొలి టీ20 వరల్డ్‌కప్ విన్నింగ్ జట్టులో భాగమైన గౌతమ్ గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు కార్తీక్ చోటు ఇవ్వకపోవడం గమనార్హం. అదేవిధంగా వరల్డ్ టీ20 నంబర్ వన్ బౌలర్ అర్ష్‌దీప్‌ను కూడా డికే పరిగణలోకి తీసుకోలేదు.

**కార్తీక్ ఎంచుకున్న ఆల్‌టైమ్ భారత టీ20 ప్లేయింగ్ ఎలెవన్**

అభిషేక్ శర్మ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, యువరాజ్ సింగ్, హార్దిక్ పాండ్యా, ఎంఎస్ ధోని (కెప్టెన్ అండ్ వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్

## పాకిస్తాన్ టూర్‌కు సౌతాఫ్రికా.. నాలుగేళ్ల తర్వాత టెస్టు సిరీస్

సౌతాఫ్రికా మెన్స్ క్రికెట్ జట్టు మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం ఈ ఏడాది అక్టోబర్‌లో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా దక్షిణఫ్రికా ఆతిథ్య పాక్‌తో రెండు టెస్టులు, మూడు వన్డేలు, టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు శనివారం ధ్రువీకరించింది. సౌతాఫ్రికా జట్టు రాక కోసం ఎదురుచూస్తున్నట్లు పీసీబీ సీఈఓ సుమైర్ అహ్మద్ సయ్యద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ అక్టోబర్ 12 నుంచి ప్రారంభం కానుంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా జరగనుంది. ఈ సిరీస్‌తో పాక్ తమ కొత్త డబ్ల్యూటీసీ సైకిల్‌ను ఆరంభించనుంది. డబ్ల్యూటీసీ 2023-25 పాయింట్ల పట్టికలో షాన్ మసూద్ అండ్ కో ఆఖరి స్థానంలో నిలిచింది. గత సైకిల్‌లో ఆడిన 14 టెస్ట్‌లలో కేవలం ఐదింట మాత్రమే విజయం సాధించింది. కానీ ఈసారి మాత్రం ఎలాగైనా టాప్-2లో నిలవాలని పట్టుదలతో మెన్ ఇన్ గ్రీన్ ఉంది. సౌతాఫ్రికాతో సిరీస్ కోసం దాదాపు రెండు వారాల ట్రైనింగ్ క్యాంపును పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

**ముందు పాక్.. ఆ తర్వాత భారత్**




సౌతాఫ్రికా పాకిస్తాన్ పర్యటన ముగించుకుని నేరుగా భారత్‌కు రానుంది. ప్రోటీస్ జట్టు టీమిండియాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లలో తలపడనుంది. సఫారీల భారత పర్యటన నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. కాగా సౌతాఫ్రికా జట్టు పాకిస్తాన్ గడ్డపై టెస్టు సిరీస్ ఆడనుండడం నాలుగేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. సౌతాఫ్రికా పాక్‌తో వారి స్వదేశంలో చివరగా 2021 టెస్టు సిరీస్ ఆడింది. ప్రోటీస్ జట్టు పాక్ పర్యటన నవంబర్ 8 న ముగియనుంది.

**పాక్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్**

తొలి టెస్టు- అక్టోబర్ 12%-%16- గడాఫీ స్టేడియం, లాహోర్
రెండో టెస్టు- అక్టోబర్ 20-24- రావల్పిండి క్రికెట్ స్టేడియం
తొలి టీ20- అక్టోబర్ 28- రావల్పిండి క్రికెట్ స్టేడియం
రెండో టీ20- అక్టోబర్-31- గడాఫీ స్టేడియం, లాహోర్
మూడో టీ20- నవంబర్ -1- గడాఫీ స్టేడియం, లాహోర్
తొలి వన్డే-నవంబర్-4- ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్
రెండో వన్డే- నవంబర్-6- ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్
మూడో వన్డే- నవంబర్ -8 ఇక్బాల్ స్టేడియం, ఫైసలాబాద్

# స్పోర్ట్స్

## సెప్టెంబర్ 28 బీసీసీఐ ఎన్నికలు.. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల!




భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికల తేదీ వచ్చేసింది. సెప్టెంబర్‌లోనే కొత్త కార్యవర్గంను ఎన్నుకోనున్నారు. ఈ ఏడాది జరగబోయే వార్షిక సమావేశం రోజైన సెప్టెంబర్ 28న ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. ముంబైలో ఉన్న బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మీటింగ్‌లో ఎన్నికల ప్రక్రియ గురించి చర్చించనున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీసీసీఐ అధ్యక్షుడి స్థానం నుంచి రోజర్ బిన్నీ వైదొలగాడు. వయసు 70 ఏళ్లు దాటడంతో అతడు బాధ్యతల నుంచి తప్పుకోగా.. కార్యదర్శిగా ఉన్న రాజీవ్ శుక్లా మధ్యంతర అధ్యక్షుడిగా వ్యవహరించనున్నాడు. అయితే.. ప్రస్తుతం బోర్డులోని సభ్యుల పదవీకాలం కూడా ముగియనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 18న ఎన్నికలు జరపాలని బీసీసీఐ తీర్మానించింది. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శితో పాటు కోశాధికారి ఎంపిక కోసం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్.. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ కోసం గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడంపై కూడా ఈ సమావేశంలో చర్చకు రానుందని సమాచారం. అపెక్స్ కౌన్సిల్‌లో బీసీసీఐ సాధారణ కార్యవర్గంలోని సభ్యుడు ఒకరు.. భారత క్రికెట్ అసోసియేషన్ నుంచి ఇద్దరు సభ్యులుగా ఉంటారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.



## పుష్పరాజ్‌ను ఫాలో అవుతున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఇంతకీ విలాయత్ బుద్ధ టీజర్ చూశారా..?

తెలుగు ప్రేక్షకులను పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ గోట్, సలార్ సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం జక్కన్న, మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 29లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మాతృభాష మలయాళంతో పాటు ఇతర భాషల సినిమాలు చేస్తున్నప్పుడు కథల ఎంపికలో ఆచితూచి ముందుకెళ్తుంటాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర ప్రేక్షకులపై బలమైన ప్రభావం చూపించేలా ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కాగా ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ విడుదలకు ముస్తాబవుతోంది. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో టీజర్ విడుదలైంది. అయితే ఈ టీజర్ చూస్తే సినిమాలో చాలా సన్నివేశాలు అల్లు అర్జున నటించిన పుష్ప సినిమాను గుర్తు తెచ్చేలా ఉన్నాయి. టీజర్ కట్ చేసిన తీరు చూస్తే ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి షాట్ వరకు చాలా సన్నివేశాలు పుష్ప మూవీని ప్రతిబింబించేలా ఉండటం చూడొచ్చు. అంతేకాదు టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. 2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేశారు. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ వస్తోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది. ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు. అయితే ఓ స్మగ్లర్ కన్ను స్కూల్ టీచర్ పెంచుతున్న గంధపు చెట్లపై పడుతుంది. అయితే ఆ స్మగ్లర్ సదరు స్కూల్ టీచర్ దగ్గర చదువుకున్న మాజీ విద్యార్థి కావడం కథలో ట్విస్ట్. ఇద్దరి మధ్య ఘర్షణ కాస్తా ఊరికి.. అక్కడి నుండి మాఫియా కనెక్ట్ అయే క్రమంలో ఎలాంటి పరిణాలు చోటుచేసుకున్నాయనేది స్టోరీ. కథ, థీమ్ వేరే అయిప్పటికీ మొత్తానికి విలాయత్ బుద్ధ టీజర్‌ను గమనిస్తే మాత్రం చాలా సీన్లు పుష్ప ఫ్రాంచైజీని గుర్తుకు తెస్తాయి. మరి పృథ్వీరాజ్ సుకుమారన్ పుష్పరాజ్‌ను ఫాలో అయి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టాలని ప్లాన్ చేశాడా..? ఏంటీ విజువల్స్ చూసిన వాళ్లు అనుకుంటున్నారు.

## బిగ్‌బాస్ 9లో నాగదుర్గ క్లారిటీ ఇచ్చిన ఫోక్ డ్యాన్సర్




తిన్నాతిరం పడతలే, ఎర్ర ఎర్ర రుమాల్ కట్టి, దారిపొంటత్తుండు, నా పేరే ఎల్లమ్మ.. వంటి పాటలతో యూట్యూబ్‌లో సెన్సేషన్ అయింది ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నాలుగేండ్ల వయసులోనే కూచిపూడి నేర్చుకుంది. పద్నాలుండేగ్ల వయసులో పేరిణి నాట్యం నేర్చుకుంది. నృత్యకారిణిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఆమె నల్గొండలో నాగదుర్గ నృత్యాలయం కూడా స్థాపించింది. లాక్‌డౌన్‌లో ఆమె నటించిన తిన్నాతిరం పడతలే.. పాట వంద మిలియన్ల వ్యూస్ సాధించింది.

**ఫోక్ సాంగ్స్ క్వీన్**

ఆ పాటతో ఆమెకు అవకాశాలు కుప్పలుతెప్పలుగా వచ్చాయి. ఎన్నో యూట్యూబ్ సాంగ్స్‌లో అందంగా స్టెప్పులేసింది. నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్‌లో నటించే ఛాన్స్ వచ్చిందట! అలాగే అశోకవనంలో అర్జున కల్యాణం మూవీలో హీరోయిన్‌గా అడిగారట! కానీ ఆ అవకాశాలను తిరస్కరించిన నాగదుర్గ.. నటన అంటే ఇష్టమే కానీ నాట్యంలో డాక్టరేట్ సాధించాలనేది నా కల అని చెప్పుకొచ్చింది. పీహెచ్‌డీ పట్టా చేతికొచ్చాకే సినిమాల గురించి ఆలోచిస్తానన్న ఈమె కలివి వనం అనే ఒకే ఒక్క సినిమాలో మాత్రం నటిచింది.

**బిగ్‌బాస్‌పై ఆసక్తి లేదు**

ఇంతలో నాగదుర్గ తెలుగు బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో పాల్గొననుందని ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారంపై నాగదుర్గ స్పందించింది. తాను బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ షోకి వెళ్లాలన్న ఆసక్తి తనకు ఏమాత్రం లేదని తెలిపింది. కాబట్టి ఈ ప్రచారానికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టమని కోరింది. అయితే త్వరలోనే ఓ పెద్ద అప్‌డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది.



## మళ్లీ తెలుగు డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు సిద్ధమైన ధనుష్.. హ్యాట్రిక్ కోసం ప్లానింగ్

తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుండడంతో ఇప్పుడు అందరి దృష్టి టాలీవుడ్‌పైనే ఉంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి బ్లాక్‌బస్టర్ల ప్రభావంతో ఇతర భాషల హీరోలు కూడా తెలుగులో అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ "మహానటి", "సీతారామం", "లక్కీ భాస్కర్" సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు..ఇప్పుడు అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా తెలుగు దర్శకులతో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో వచ్చిన 'సార్' మూవీ మంచి హిట్‌గా నిలవగా, ఇటీవల శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'కుబేర' చిత్రంతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాను రూపొందిస్తూనే, మరోవైపు కొత్త తెలుగు ప్రాజెక్ట్‌కు కూడా సైన్ చేసినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. 2018లో 'నీదీ నాదీ ఒకే కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు ఊడుగుల, 2022లో 'విరాట పర్వం' ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ చిత్రం కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినా, వేణుకు మంచి డైరెక్టర్‌గా గుర్తింపు దక్కింది. మూడేళ్ల తర్వాత అతను మళ్లీ డైరెక్షన్ చేసేందుకు రెడీ అయ్యాడు. తాజాగా వేణు ఊడుగుల ఓ పవర్‌ఫుల్ కథతో మళ్లీ తెరపైకి వచ్చాడట. ఈ కథను కోలీవుడ్ స్టార్ ధనుష్‌కు వినిపించగా, ఆయన కథ విని వెంటనే ఓకే చెప్పినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను యూవీ క్రియేషన్స్ నిర్మించనున్నట్లు ఫిలింనగర్‌లో చర్చ నడుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా సాగితే, ఈ చిత్రం గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఈటీవీ విన్‌తో కలిసి 'రాజు వెడ్స్ రాంబాబు' అనే చిత్రాన్ని నిర్మించిన వేణు, మళ్లీ డైరెక్ట్ చేయనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సార్', 'కుబేర' చిత్రాలతో ఇప్పటికే రెండు విజయాలను అందుకున్న ధనుష్, ఇప్పుడు వేణు ఊడుగుల దర్శకత్వంలో రూపొందబోయే ఈ కొత్త చిత్రంతో తెలుగులో హ్యాట్రిక్ హిట్ సాధించాలనే ఉద్దేశంతో ఉన్నాడని టాక్. ధనుష్ ఎలాంటి పాత్రలో కనిపించనున్నాడన్నది ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉండగా, ఇటీవల బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ డేటింగ్‌లో ఉన్నాడని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

## నాగ చైతన్య క్లాప్.. కొత్త సినిమాను ప్రారంభించిన అల్లరి నరేష్




ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటుడు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.




## 'ప్రొద్దుటూరు దసరా' ఎంగేజింగ్‌గా ఉంది: దర్శకుడు కరుణ కుమార్

'ఓ ఘటన లేదా, వ్యక్తికి సంబంధించిన విషయాల్ని, నిజాల్ని చూపించే డాక్యుమెంటరీస్ ఉంటాయి. ఓ సరైన డాక్యుమెంటరీకి సినిమా కంటే పెద్ద రీచ్ ఉంటుంది. డాక్యుమెంటరీ అంటే ఎంగేజింగ్‌గా ఉండదని అంతా అనుకుంటారు. కానీ 'ప్రొద్దుటూరు దసరా' ఎంతో ఎంగేజింగ్‌గా, అద్భుతంగా అనిపించింది' అన్నారు దర్శకుడు కరుణ కుమార్. బాల్కనీ ఒరిజినల్స్, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల నిర్మాతగా తీసిన డాక్యుమెంటరీ 'ప్రొద్దుటూరు దసరా'. మురళీ కృష్ణ తుమ్మ ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ డాక్యుమెంటరీని శుక్రవారం (సెప్టెంబర్ 5) నాడు ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు కరుణ కుమార్, విప్లవ్, మహేష్ విట్టా, ఉదయ్ గుర్రాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్యుమెంటరీ స్క్రీనింగ్ అనంతరం.. ఈ సందర్భంగా దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ .. డాక్యుమెంటరీ అంటే ఇలానే తీయాలి అనే నియమాల్ని బద్దలు కొడుతూ. ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తెరకెక్కించారు. యశ్వంత్ నాగ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆర్ఆర్, పాట విన్నా కూడా గూస్ బంప్స్ వచ్చాయి. ఏఐని వాడుకుని గొప్పగా చూపించారు. ఇంటర్నేషనల్ వైడ్‌గా డాక్యుమెంటరీలను ఎన్నో ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శిస్తుంటారు. డాక్యుమెంటరీ అనేది దృశ్యరూపంలో ఉండే చరిత్ర. 'ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తీసిన ప్రతీ ఒక్కరికీ కంగ్రాట్స్' అని అన్నారు. నిర్మాత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ... ఇప్పటి వరకు మా ఏరియా అంటే వయలెన్స్ మాత్రమే ఉంటుందని అంతా అనుకుంటూ ఉన్నారు. కానీ ఇప్పుడు మా మూలాల్లోని కథల్ని చూపిస్తాను. యశ్వంత్ మ్యూజిక్, నిఖిల్ కెమెరా వర్క్ గొప్పగా వచ్చింది. ఈ డాక్యుమెంటరీకి సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com